జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
6-2-29/3/12, 3వ అంతస్తు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 5 సంచిక 108 | హైదరాబాద్, ఫిబ్రవరి 08 మంగళవారం 2022 | 8 పేజీలు | వెల : 5.00

## యాదాద్రి పనుల పురోగతిపై కేసీఆర్ సమీక్ష..




యాదాద్రి: ముఖ్యమంత్రి కేసీఆర్ నేడు యాదాద్రిలో పర్యటించబోతున్నారు. ఈ క్రమంలోనే అభివృద్ధి పనులను మరోసారి పరిశీలించనున్నారు. మార్చి 28వ తేదీన మహాకుంభ సంప్రోక్షణ కార్యక్రమం నిర్వహించాలని నిర్ణయించిన నేపథ్యంలో ఏర్పాట్ల విషయమై సమీక్షించనున్నారు. సీఎం కేసీఆర్ సోమవారం యాదాద్రిలో పర్యటించనున్నారు. యాదాద్రి ఆలయ అభివృద్ధి పనులను మరోసారి పరిశీలించనున్నారు. మార్చి 28వ తేదీన మహాకుంభ సంప్రోక్షణ కార్యక్రమం నిర్వహించాలని ఇప్పటికే ప్రభుత్వం నిర్ణయించింది. ఆ దిశగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలోనే పనుల పురోగతిని సీఎం స్వయంగా పరిశీలించనున్నారు.. ఇటు మహా సుదర్శన యాగం, ఇతర ఏర్పాట్లను అధికారులతో సమీక్షించనున్నారు. అలాగే, పునర్నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్న నేపథ్యంలో ఆలయ ప్రారంభోత్సవంపై సీఎం కేసీఆర్ కీలక ప్రకటన చేసే అవకాశమున్నట్లు సమాచారం.

## కొవిడ్ తర్వాత కొత్త ప్రపంచం..
# అమృత్ యుగంలోకి పయనిస్తున్నాం


### పార్లమెంట్‌లో మోడీ

ఢిల్లీ: కొవిడ్ మహమ్మారి తర్వాత మనం కొత్త ప్రపంచం వైపు పయనిస్తున్నామని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై ఇవ్వాల లోక్‌సభలో ప్రధాని ప్రసంగిస్తూ.. దేశం 75 ఏళ్ల స్వాతంత్ర్య వేడుకలను జరుపుకుంటోందన్నారు. రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత ప్రపంచం ఒక పెద్ద మార్పును చూసింది. ఇప్పుడు మనం



జీవిస్తున్న కొత్త ప్రపంచ క్రమం కొవిడ్ –19 మహమ్మారి తర్వాత మనం ఎట్లుంటామో తెలియజేస్తుంది.. మహమ్మారి నుంచి కోలుకుని కొత్త ప్రపంచ క్రమం వైపు పయనిస్తున్నట్లు (మిగతా 2లో..)

## రామానుజ ఉత్సవాలకు రానున్న రాష్ట్రపతి.. టూర్ షెడ్యూలు ఖరారు



హైదరాబాద్ : రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఈనెల 13, 14 తేదీల్లో తెలంగాణలో పర్యటించనున్నారు. ఈ మేరకు రాష్ట్రపతి కార్యాలయం రాష్ట్ర ప్రభుత్వానికి తాత్కాలిక షెడ్యూల్ పంపించింది. రాష్ట్రపతి 13న ముంబై నుంచి హైదరాబాద్‌కు ప్రత్యేక విమానంలో వస్తారు. సాయంత్రం 5.30 గంటలకు ముచ్చింతల్‌లో జరిగే శ్రీరామానుజ సహస్రాబ్ది ఉత్సవాలలో పాల్గొంటారు. ఆ తరువాత రాజ్‌భవన్‌కు చేరుకొని రాత్రి అక్కడే బసచేస్తారు. 14న ఉదయం 10.20 గంటలకు ప్రత్యేక విమానంలో తిరిగి ఢిల్లీకి వెళ్తారు.

## ఇంటర్ పరీక్షల షెడ్యూల్ విడుదల



హైదరాబాద్ : తెలంగాణ ఇంటర్ పరీక్షల షెడ్యూల్ విడుదలైంది. ఏప్రిల్ 20 నుంచి మే 2వ తేదీ వరకు ఫస్టియర్ పరీక్షలు జరగనున్నయి. ఏప్రిల్ 21 నుంచి మే 5వ తేదీ వరకు ఇంటర్ సెకండియర్ పరీక్షలు ఉంటాయని ఇంటర్ బోర్డు తెలిపింది. కాగా, మార్చి 23 నుంచి ఏప్రిల్ 8వ తేదీ వరకు ప్రాక్టికల్ పరీక్షలు ఉంటాయని అధికారులు వెల్లడించారు. ఏప్రిల్ 11న ఎథిక్స్, 12న హ్యూమన్ వాల్యూస్ పరీక్షలు నిర్వహించనున్నారు. త్వరలోనే పరీక్షల పూర్తి షెడ్యూల్ విడుదల చేస్తామని ఇంటర్ బోర్డు ప్రకటించింది.

## ఇంటికే సమ్మక్క సారక్క ప్రసాదం డెలివరీ

### మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి



వరంగల్ : మేడారం సమ్మక్క సారలమ్మ వారి ప్రసాదంను ఆర్టీసీ పార్సిల్ సర్వీస్ తో పాటు పోస్ట్ ద్వారా భక్తుల ఇళ్ల వద్దకు చేర్చనున్నట్లు దేవాదాయశాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు. ఆర్టీసీ, తపాలా, ఐటీ శాఖల సహకారంతో డోర్ డెలివరీ చేసేలా దేవాదాయ శాఖ ఏర్పాట్లు చేస్తుందని ఆయన తెలిపారు. అమ్మవారి ప్రసాదంను డోర్ డెలివరీ చేసేందుకు ఇండియన్ పోస్టల్, ఆర్టీసీ, ఐటీ శాఖల సేవలను వినియోగించుకోనున్నట్లు ఆయన తెలిపారు. అమ్మవారి ప్రసాదం నేరుగా పొందలేని వారికి ఆర్టీసీ పార్సిల్ సర్వీస్ లేదా పోస్ట్ ద్వారా తమ ఇంటికే చేరవేసేలా ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. భక్తుల ఆర్డర్ మేరకు ఇంటి నుంచే బెల్లం- బంగారం ప్రసాదం అమ్మవారికి సమర్పించే వారి కోసం కూడా ఆర్టీసీ సంస్థ భక్తుల ఇంటికి వచ్చి ప్రసాదాన్ని తీసుకుని వెళ్లనుందని, దానిని అమ్మవారికి సమర్పించి భక్తులకు అందేజేయనున్నట్లు వెల్లడించారు.ఆన్ లైన్ లో మీ సేవ లేదా టీయాప్ ఫోలియో (మొబైల్ ప్లే స్టోర్ డౌన్ లోడ్ చేసుకుని ) లో బుక్? చేసుకోవాలన్నారు. అనంతరం వారికీ పోస్టల్ సేవల ద్వారా ప్రసాదాన్ని డోర్ డెలివరీ చేస్తారని తెలిపారు. ఆర్టీసీ పార్సిల్ సేవల ద్వారా ప్రసాదాన్ని పొందాలనుకునే వారు ఆ సంస్థను సంప్రదించాలని అన్నారు. ఈ సేవలకు గాను ఒక ప్రసాదం ప్యాకెట్ కు భక్తులు రూ.225 చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. (ఆర్టీసీ ద్వారా సేవలను పొందేవారికి ఈ ఛార్జీలు వర్తించవు. దూరాన్ని బట్టి చార్జీలను ఆర్టీసీ సంస్థ నిర్ణయిస్తుంది) 200 గ్రాముల బెల్లం ప్రసాదం, పసుపు కుంకుమ, అమ్మవారి ఫోటో ను భక్తులకు ఇంటి వద్ద అందజేస్తామన్నారు. ఫిబ్రవరి 12- 22 వరకు ఆన్ లైన్ లో ఇంటికే ప్రసాదం సేవలను వినియోగించుకోవాలని మంత్రి కోరారు.

## గ్యాస్ ట్యాంకర్ పేలి ఇద్దరు మృతి



సూర్యాపేట : గ్యాస్ ట్యాంకర్ పేలి ఇద్దరు అక్కడిక్కడే మృతిచెందగా పలువురికి తీవ్ర గాయాలైన సంఘటన సూర్యాపేట పట్టణంలో జరిగింది. సూర్యాపేట కొత్త బస్టాండ్ జాతీయ రహదారిపై ఈరోజు ఈ ఘటన చోటుచేసుకుంది. బాధితులను, మృతదేహాలను స్థానిక సూర్యాపేట జనరల్ ఆసుపత్రి పట్టణ ఇన్ స్పెక్టర్ ఆంజనేయులు హుటాహుటిన తరలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## భద్రత కల్పించినా ఒవైసీనే నిరాకరించారు: అమిత్‌షా



న్యూఢిల్లీ: ఎంఐఎం చీఫ్, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీకి కేంద్రం భద్రత కల్పించినా ఆయనే నిరాకరించారని కేంద్ర హోం మంత్రి అమిత్ షా రాజ్యసభకు తెలిపారు. యూపీలోని మీరట్‌లో ఒవైసీ కారుపై దుండగులు ఇటీవల కాల్పులు జరిపిన ఘటన సంచలనం సృష్టించింది. దీనిపై అమిత్‌షా రాజ్యసభలో ఒక ప్రకటన చేస్తూ, ఘటన జరిగిన వెంటనే ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం నుంచి నివేదిక తెప్పించుకున్నామని చెప్పారు. దీనికి ముందు కేంద్ర భద్రతా సంస్థల సమాచారం మేరకు ఒవైసీకి భద్రత కల్పించాలని కేంద్రం ఆదేశించినట్టు చెప్పారు. అయితే, అందుకు ఒవైసీ ఇష్టపడలేదని, ఢిల్లీ, తెలంగాణ పోలీసులు ఆయనకు భద్రత కల్పించేందుకు ప్రయత్నాలు చేసినప్పటికీ అవి ఫలించలేదని చెప్పారు. దీంతో ఒవైసీ భద్రతను మరోసారి అంచనా వేసి ఒక బుల్లెట్ ప్రూవ్ కారు, జడ్ కేటగిరి సెక్యూరిటీ కేటాయించామని తెలిపారు. అప్పుడు కూడా ఒవైసీ నిరాకరించినట్టు సభకు తెలిపారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం కల్పించిన భద్రతకు ఒవైసీ సమ్మతించాలని విజ్ఞప్తి చేశారు. ఒవైసీపై కాల్పుల ఘటన జరిగిన వెంటనే తక్షణ చర్యలు చేపట్టామని, ఆ ఘటనతో ప్రమేయం ఉన్న ఇద్దర్ని అరెస్టు చేశామని, లైసెన్స్ లేని రెండు పిస్తోళ్లు, ఒక ఆల్టో కారు వారి నుండి స్వాధీనం చేసుకున్నామని అమిత్‌షా తెలిపారు. ఫోరెన్సిక్ టీమ్ సైతం సాక్ష్యాలను సేకరించిందని అన్నారు.

## రెండు వారాల్లో ఆ జంట టవర్లను కూల్చేయండి: సుప్రీంకోర్టు



న్యూఢిల్లీ: నోయిడాలోని సూపర్‌టెక్ ఎమరాల్డ్ కోర్టు ప్రాజెక్టులో భాగంగా నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా నిర్మించిన జంట టవర్ల కూల్చివేత పనులను రెండు వారాల్లో మొదలుపెట్టాలని భారత అత్యున్నత న్యాయస్థానం ఆదేశించింది. నోయిడాలోని సెక్టార్ 93లో ఉన్న ఎమరాల్డ్ కోర్టులోని 40 అంతస్తుల ఈ టవర్లలో ఫ్లాట్లు బుక్ చేసుకున్న వారికి సొమ్ము వెనక్కి ఇవ్వాలని జస్టిస్ డీవై చంద్రచూడ్, జస్టిస్ సూర్య కాంత్‌లతో కూడిన ధర్మాసనం ఇది వరకే సూపర్ టెక్ లిమిటెడ్‌ను ఆదేశించింది. 72 గంటల్లోపు అన్ని ఏజెన్సీలతో సమావేశమై టవర్ల కూల్చివేతకు సంబంధించి షెడ్యూల్‌ను ఖరారు చేయాలని నోయిడా అథారిటీ ఎగ్జిక్యూటివ్ అధికారిని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఇందుకు సంబంధించిన సమాచారాన్ని నోయిడా అథారిటీ మూడు రోజుల్లో కోర్టుకు సమర్పించాల్సి ఉంటుంది. ఈ టవర్లలో ఫ్లాట్లు బుక్ చేసుకున్న 38 మంది తాము చెల్లించిన సొమ్మును వెనక్కి ఇచ్చేలా డెవలపర్‌ను ఆదేశించాలని కోరుతూ దాఖలు చేసిన పిటిషన్లను ఇది వరకే విచారించిన కోర్టు వారికి ఆ మొత్తాన్ని తిరిగి చెల్లించాలని ఆదేశించింది.ఈ ట్విన్ టవర్లను అక్రమంగా నిర్మించినట్టు గుర్తించిన సుప్రీంకోర్టు గతేడాది ఆగస్టు 31నే వీటిని కూల్చివేయాలని ఆదేశించింది. ఈ ఆదేశాల నేపథ్యంలో కూల్చివేత ఏజెన్సీతో ఒప్పందం (మిగతా 2లో..)

## క్రాష్ ల్యాండింగ్ చేసినందుకు కోట్ల రూపాయల ఫైన్



గ్వాలియర్: విమానాన్ని క్రాష్ ల్యాండింగ్ చేసినందుకు ఓ పైలట్‌కు మధ్యప్రదేశ్ సర్కారు భారీ జరిమానా విధించింది. సరిగ్గా ల్యాండింగ్ చేయనందున ఎయిర్ క్రాఫ్ట్‌కు నష్టం వాటిల్లిందనే కారణంతో కెప్టెన్ మాజిద్ అక్తర్‌కు ప్రభుత్వం రూ.85 కోట్ల ఫైన్ వేసింది. క్రాష్ ల్యాండింగ్ వల్ల విమానం పాడవడంతో స్క్రాప్‌కు వేశామని, అందుకు రూ.60 కోట్లు జరిమానా చెల్లించాలని రాష్ట్ర సర్కారు పేర్కొంది. అదే సమయంలో ప్రైవేటు ఆపరేటర్ల నుంచి కొత్త ఎయిర్ క్రాఫ్ట్ కొనేందుకు మరో రూ.25 కోట్లు అవసరమవుతాయని.. మొత్తంగా రూ.85 కోట్లు కట్టాల్సిందేనని పైలట్ మాజిద్‌కు ప్రభుత్వం స్పష్టం చేసింది. అలాగే విమానాలు నడపకుండా మాజిద్ ఫ్లయింగ్ లైసెన్స్ పై డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) ఏడాది పాటు నిషేధం విధించింది. ఈ ప్రమాదంపై ఎయిర్ క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో విచారణ చేస్తోంది.

**అసలేం జరిగిందంటే..**

కరోనా పేషెంట్లకు ట్రీట్‌మెంట్‌లో ఇచ్చే రెమిడెసివిర్ బాక్సులతో కూడిన క్రాఫ్ట్ కింగ్ ఎయిర్ బీ 250 జీటీ అనే విమానం 2021, మే6న అహ్మదాబాద్ నుంచి గ్వాలియర్‌కు బయలుదేరింది. మధ్యప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన ఈ విమానం.. (మిగతా 2లో..)



## అమృత్ యుగంలోకి పయనిస్తున్నాం

(మొదటి పేజీ తరువాయి)

నేను స్పష్టంగా భావిస్తున్నా.. ఇది మనందరికీ ఒక మలుపు. అని ప్రధాని మోదీ అన్నారు. ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ దేశానికి స్ఫూర్తినిచ్చే అవకాశాన్ని అందించిందని ఒక దేశంగా మనం ఈ అవకాశాన్ని వదులుకోకూడదు.. మనం అమృత యుగంలోకి ప్రవేశిస్తున్నామని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు.

## రెండు వారాల్లో ఆ జంట టవర్లను కూల్చేయండి: సుప్రీంకోర్టు

(మొదటి పేజీ తరువాయి)

కుదుర్చుకోవాలంటూ జనవరి 17న మరోమారు సూపర్ టెక్ లిమిటెడ్‌ను కోర్టు ఆదేశించింది.అయితే, వాటిని సురక్షితంగా కూల్చివేసేందుకు తమకు మూడు నెలల సమయం కావాలని సూపర్ టెక్ కోర్టును కోరింది. దీంతో ఆగ్రహం వ్యక్తం చేసిన కోర్టు.. న్యాయస్థానంతో పరాచికాలాడితే జైలుకు పంపాల్సి వస్తుందని ఆ సంస్థ డైరెక్టర్లను ఆదేశించింది. అలాగే, ట్విన్ టవర్లలో ఫ్లాట్‌లను బుక్ చేసుకున్న గృహ కొనుగోలుదారులందరికీ ఫిబ్రవరి 28వ తేదీ లోపు వడ్డీతో సహా డబ్బును తిరిగి చెల్లించాలని సూపర్ టెక్‌ను కోర్టు ఆదేశించింది.

## రెండు రోజుల్లో ఇంటర్ షెడ్యూల్

హైదరాబాద్, ఫిబ్రవరి 6, :కరోనా కారణంగా గత రెండు అకడమిక్స్ ఇయర్స్‌లో విద్యా వ్యవస్థ పూర్తిగా దెబ్బతిన్న విషయం తెలిసిందే. కరోనా కేసులు విపరీతంగా పెరిగిన నేపథ్యంలో దేశంలో దాదాపు అన్ని రాష్ట్రాలు పరీక్షలను రద్దు చేస్తూ విద్యార్థులను ప్రమోట్ చేస్తూ వచ్చాయి. ఇదిలా ఉంటే తెలంగాణలో ఈసారి కూడా ప్రాక్టికల్స్ ఉండవన్నట్లు గత కొన్ని రోజులుగా చర్చ జరుగుతోంది. కొన్ని పత్రికల్లో కూడా ఈసారి కూడా ప్రాక్టికల్స్ నిర్వహణ సందేహం అన్నట్లు వార్త కథనాలు వచ్చాయి. దీంతో ఈ విషయంపై ఇంటర్ బోర్డ్ క్లారిటీ ఇచ్చింది.ఇంటర్ పరీక్షలపై జరుగుతోన్న ప్రచారానికి ఫుల్ స్టాప్ పెట్టిన ఇంటర్ బోర్డ్ క్లారిటీ ఇచ్చేసింది. ఈసారి పరీక్షలను ఎట్టి పరిస్థితుల్లో నిర్వహిస్తామని తేల్చి చెప్పేసింది. ఈ విషయమై అధికారికంగా ప్రకటన విడుదల చేసింది. 'గతేడాది కరోనా కారణంగా భౌతికంగా తరగతులు నిర్వహించలేదు, కేవలం 45 రోజులు మాత్రమే తరగుతులు జరిగాయి. ఈ కారణంగానే పరీక్షలు లేకుండానే విద్యార్థులను ప్రమోట్ చేయాల్సి వచ్చింది. అయితే 2021-2022 అకడమిక్ ఇయర్‌లో పరిస్థిలో మార్పు వచ్చింది. జనవరిలో కేవలం 14 రోజులు మాత్రమే కాలేజీలు మూతపడ్డాయి. ఫిబ్రవరి 1 నుంచి యథాతథంగా తరగతులు కొనసాగుతున్నాయి.వీటన్నింటిని పరిగణలోకి తీసుకున్న నేపథ్యంలో ప్రాక్టికల్ పరీక్షలను ఎప్పటిలాగే థియరీ పరీక్షలకు ముందే నిర్వహించనున్నాము. పరీక్షలను నిర్వహించకుండానే ప్రమోట్ చేసే ఆలోచనే లేదు. ప్రాక్టికల్, థియరీ పరీక్షల షెడ్యూల్‌ను ఒకటి, రెండు రోజుల్లో విడుదల చేయనున్నాము. విద్యార్థులంతా ఈ విషయాన్ని గమనించాలి' అంటూ తెలంగాణ బోర్డ్ స్పష్టతనిచ్చింది.

డిగ్రీలోనూ అడిషనల్ చాయిస్

రాష్ట్రంలోని 6 యూనివర్సిటీల పరిధిలోని డిగ్రీ స్టూడెంట్లకు ఈనెల 28 నుంచి ఫస్ట్ సెమిస్టర్ పరీక్షలు నిర్వహించాలని ఉన్నత విద్యామండలి నిర్ణయించింది. శనివారం ఉస్మానియా, కాకతీయ, టీయూ, ఎంజీయూ, శాతవాహన, పాలమూరు తదితర వర్సిటీల వీసీలతో హయ్యర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ చైర్మన్ ఆర్.లింబాద్రి, వైస్? చైర్మన్?వెంకటరమణ వర్చువల్‌గా సమావేశమయ్యారు. కరోనా కారణంగా స్టూడెంట్స్‌లో ఎగ్జామ్స్?పట్ల ఏర్పడిన భయాన్ని తొలగించేందుకు ఎగ్జామ్ పేపర్లలో చాయిస్ పెంచాలని నిర్ణయించామని లింబాద్రి తెలిపారు. పరీక్షా సమయాన్ని రెండున్నర గంటల నుంచి 3 గంటలకు పెంచనున్నట్టు వివరించారు. ఈనెల17 లాస్ట్ టీచింగ్ డే అని, 18 నుంచి 25 వరకు ప్రాక్టికల్ ఎగ్జామ్స్ జరుగుతాయని అన్నారు. ఈనెల 28 నుంచి మార్చి 24 వరకు డిగ్రీ ఫస్ట్ సెమిస్టర్ థియరీ పరీక్షలుంటాయని చెప్పారు.వివిధ వర్సిటీల పరిధిలోని కాలేజీల్లో పీజీ కోర్సుల్లో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి మరో విడత అడ్మిషన్ల కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్టు టీఎస్‌సీహెచ్ఈ చైర్మన్ లింబాద్రి తెలిపారు. ఒకటి, రెండు రోజుల్లో నోటిఫికేషన్ ఇస్తామన్నారు.

## ఎలక్షన్ అజెండాగా హుస్సేన్ సాగర్

హైదరాబాద్, ఫిబ్రవరి 7, :హుస్సేన్ సాగర్ బ్యూటిఫికేషన్ ఎన్నికల అజెండాగా మారింది. రాబోయే అసెంబ్లీ ఎన్నికలకు ముందే హుస్సేన్‌సాగర్‌ను ఐకానిక్ ప్లేస్ గా మార్చాలనే ఆలోచనలో ప్రభుత్వం ఉండటంతో మరిన్ని ఆధునిక హంగులు జోడించేందుకు హెచ్ఎండీఏ అధికారులు సిద్ధమయ్యారు. ఇప్పటికే రెయిలింగ్ పనులు, పాత కాలపు స్ట్రీట్ లైట్లతోపాటు, పాత్ వేలను అప్ గ్రేడ్ చేశారు. రూ. 1500 కోట్లతో హుస్సేన్ సాగర్‌తో పాటు దాని చుట్టుపక్కల బ్యూటిఫికేషన్ పనులకు 2018లోనే ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ఇప్పటికే రూ. 350 కోట్ల అభివృద్ధి పనులను పూర్తి చేశారు. 14 కి.మీ విస్తరించిన హుస్సేన్ సాగర్ ప్రాంతంలో బోటింగ్, బుద్ధుడి విగ్రహం, ట్యాంక్ బండ్, నెక్లెస్ రోడ్డు ప్రాంతాలు పర్యాటకులను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. ముఖ్యంగా లుంబినీ పార్క్, ఎన్టీఆర్ గార్డెన్, సంజీవయ్య పార్క్ తో పాటు అభివృద్ధి పనుల్లో భాగంగా కొత్తగా ఏర్పాటైన అమ్యూజ్ మెంట్ పార్కులు, ఫుడ్ కోర్టులకు జనాల తాకిడి పెరుగుతోంది. దీంతో మరింత అభివృద్ధి చేయాలని హెచ్ఎండీఏను కేటీఆర్ ఆదేశించారుమంత్రి కేటీఆర్ ఆదేశాలతో అధికారులు పెండింగ్ పనులపై దృష్టి పెట్టారు. ఇందులో బయో రెమిడియేషన్, ల్యాండ్ స్కేప్ డెవలప్ మెంట్, గ్రీనరీతో పాటు, పీవీ స్టాచ్యూ, నెక్లెస్ రోడ్డులో వీడీసీసీ పనులు, సైక్లింగ్ ట్రాకులు, రెయిలింగ్ పనులు, పాత్ వేల నిర్మాణం చేసి, సండే ఫండే పేరిట జనాలను ఆకట్టుకుంటున్నారు. గత ఎన్నికల్లోనే హుస్సేన్ సాగర్ డెవలప్ మెంట్ ఎలక్షన్ అజెండాగా ఉంది. కానీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఏమాత్రం నెరవేరలేదు. కేవలం పై పై మెరుగులు తప్ప... నాలాల గుండా వచ్చే సీవరేజీ వాటర్‌ను కూడా పూర్తి స్థాయిలో ట్రీట్‌మెంట్ చేయలేకపోయినట్లు విమర్శలు వచ్చాయి. నిధుల కొరత, పర్యావరణ అనుమతులు, ఇతర అంశాలతో పనులు ముందుకు సాగలేదని అధికారులు చెప్తున్నారు. దీంతో వచ్చే ఎన్నికల నాటికి హుస్సేన్ సాగర్‌ను ఐకానిక్‌గా ప్రమోట్ చేసుకునేందుకు ప్రభుత్వం సిద్ధమైనట్లు తెలుస్తోంది. సాగర్ అడుగు భాగాన్ని ముట్టుకోకుండానే చుట్టూరా డెవలప్ చేసేలా రూపొందించిన ప్రణాళికలను మంత్రి కేటీఆర్ అనుమతించారుహుస్సేన్ సాగర్ చుట్టూ కమర్షియల్ యాక్టివిటీని పెంచేలా నైట్ బజార్, రివర్ ఫ్రంట్ తరహాలో భారీ నిర్మాణాలకు హెచ్ఎండీ శ్రీకారం చుట్టింది. దాదాపు రూ. 50 కోట్లతో పనులు చేయనుంది.

## 24 అడుగుల అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం



గన్నవరం,ప్రజాపాలన ప్రతినిధి ఫిబ్రవరి07:ఉంగుటూరు మండలం తేలప్రోలు గ్రామంలో 24 అడగుల అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతీష్టాపన కనులపండుగా సాగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే వల్లభనేని వంశీ మోహన్ , ఉంగుటూరు ద్రోణవల్లి తహసీల్దార్ వనజాక్షి లు ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు. ఆగిరపల్లి వాస్తవ్యులు రత్నాకరం వెంకట రామకృష్ణ చార్యులు శిష్య బృందం వేద మంత్రోర్ఛనల మధ్య అశ్విని నక్షత్రయుక్త కుంభలగ్న , పుష్కరాంశం త్రయాహ్నిక దీక్షతో వీరభద్ర విశ్వేశ్వరరెడ్డి దంపతులచే అంజనేయ శిలా విగ్రహ ప్రతిష్ఠ నిర్వహించారు. అనంతరం మంగళ వాయిద్యాల నడుమ కలశాల ఉరేగింపు నిర్వహించారు. ఉదయం నుంచి అగ్ని ఆరాధనలు , అంజనేయమూల మంత్ర హోమం , గత్వపూజ , ధాత్వున్యాసం , రత్న న్యాసం , బీజ న్యాసం ప్రాణ ప్రతీష్ఠ ,కుంభాభిషేకం, మహా పూర్ణహుతి , శ్రీ సీతారామస్వామి వార్ల శాంతి కల్యాణం విశేష పూజలు వైభవోపేతంగా నిర్వహించారు అంజనేయ విగ్రహా ప్రతిష్ఠస్థాపన 30 ఏళ్ల చిరకాల వాంఛ నేరవేరినందకు గ్రామస్తులు అనందం వ్యక్తం చేస్తున్నారు.శంకుస్థాపన చేసిన నాలుగు నెలల్లో విగ్రహా నిర్మాణం పూర్తి చేశారు. భక్తులు కోసం ఏర్పాటు చేసి అన్న సమారాధన ఎమ్మెల్యే వల్లభనేని వంశీ మోహన్ ప్రారంభించారు. ఎమ్మెల్యే వంశీ స్వయంగా భక్తులకు ఆహార పదార్థాలు వడ్డించారు. విగ్రహా ప్రతిష్ఠకు సహాయ సహాకారాలు అందజేసి ప్రతి ఒక్కరికి కమిటీ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో అభయాంజనేయ భక్త సమాజం కమీటి సభ్యులు వింతా తిరుమల రెడ్డి ,భీమవరపు శ్రీనివాసరెడ్డి , కలకోటి రామకోటిరెడ్డి , ఆళ్ల రామిరెడ్డి , కొల్లి వీరారెడ్డి , సర్పంచ్ లాం దిబోరా , ఉప సర్పంచ్ వింతా ఆదినారాయణ రెడ్డి , ఎంపీపీ పులపాక ప్రసన్న లక్ష్మీ , వైకాపా మండల కన్వీనర్ వింతా శంకరరెడ్డి , గ్రామ పార్టీ వింత శ్రీనివాసరెడ్డి , అవుతు నాగిరెడ్డి , శనగల శ్రీనివాసరెడ్డి , వజ్రాల శ్రీనివాసరెడ్డీ , శనగల సుజాత ,మండల వైకాపా అధ్యక్షుడు గుడిసే బాలస్వామి , నక్కా గాంధీ, కోమ్మా కోట్లు , అర్వీఆర్. కోనేరు సుబ్బారావు ,భీమవరపు యేతంద్ర రామకృష్ణ (రాము) కృష్ణారెడ్డి , రాంబాబు, కొమరవల్లి కిరణ్ , గొన్నూరు సీమయ్య గ్రామ పంచాయతీ ఈవో, విజయకుమార్ , వీఆర్వో సునీల్ పలు శాఖల అధికారులు ,సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

## విద్యార్థులు సమాజంపట్ల బాధ్యతగా ఉండాలి




నరసాపురం, ఫిబ్రవరి 7 (ప్రజాపాలన ప్రతినిధి) : నరసాపురం మండలం ఎల్ బి చర్ల గ్రామంలో సోమవారం వై.యన్. కళాశాల ఆధ్వర్యంలో ఎన్.ఎస్.ఎస్. స్పెషల్ క్యాంపును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిదిగా వై.యన్.కళాశాల డీన్ డా. గంధం శ్రీరామకృష్ణ ముఖ్య అతిదిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థినీ, విద్యార్దులు సేవాభావంతో ఉంటూ సమాజం పట్ల భాద్యతగా వ్యవహరించాలని అన్నారు. సమాజం పట్ల భాద్యత అంటే వివరిస్తూ ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని, వెహికల్ డ్రైవ్ చేసేటప్పుడు సెల్ ఫోనులో మాట్లాడకుండా డ్రైవ్ చేయాలనీ, హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, రైల్వేగేటు వేసినప్పుడు రైల్వే గేటును తప్పించుకుని వెళ్లరాదని, సేఫ్టీ రూల్స్ ను తప్పకుండా ప్రతి ఒక్కరు భాద్యతతో పాటించాలని ఆయన వివరించారు. స్టేజి మీద ఎలా మాట్లాడాలో వలంటీర్లకు డా. గంధం శ్రీరామకృష్ణ శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా వాలంటీర్లకు మాస్కులను పంపిణిచేసారు. సేఫ్టీ రూల్స్ పట్ల గ్రామ ప్రజలకు అవగాహన కల్పిస్తూ వందమంది ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుబ్బల యమునా భానుమూర్తి, ఎం.పి.టి.సి. ఎం.బాబురావు, వైసిపి గ్రామ అధ్యక్షుడు బొడ్డు ఆశీష్ కుమార్, ఉప-సర్పంచ్ కటకంశెట్టి మామాజీ, ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్స్ ఆర్.వి. సత్యనారాయణ , ఎస్. యాకోబు మరియు వలంటీర్లు పాల్గొన్నారు.

## యుఎస్ అగ్రీ సీడ్స్ ఎస్డబ్ల్యూ 413 మిరప రకంతో అధిక దిగుబడులు. సీనియర్ మేనేజర్ సుబ్బారెడ్డి




చిలకలూరిపేట:(ప్రజా పాలన)ప్రముఖ విత్తన తయారీ కంపెనీ యుఎస్ అగ్రీ సీడ్స్ వారి ఉత్పత్తులలో ఒకటైన ఎస్డబ్ల్యూ 413 మిరప రకం రైతులకు అధిక దిగుబడులు ఇస్తున్నట్లు ఆ కంపెనీ సీనియర్ టెర్రిటరీ మేనేజర్ భీమనాథుని సుబ్బారెడ్డి పేర్కొన్నారు. మండలంలోని ఇర్లపాడు గ్రామానికి చెందిన రైతు సిరిబోయిన కోటేశ్వరరావు కు చెందిన మిరప వ్యవసాయ క్షేత్రంలో సోమవారం క్షేత్ర స్థాయి ప్రదర్శన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ప్రదర్శనకు వచ్చిన రైతులతో సుబ్బారెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న వాతావరణ పరిస్థితులను తట్టుకుని ఎస్డబ్ల్యూ 413 మిరప రకం రైతులకు అండగా నిలుస్తున్నట్లు వివరించారు. మంచి రంగుతో పాటు అధికమైన కారం శాతం ఈ వంగడం ప్రత్యేకతని, పూతలో ఎక్కువ శాతం పంట ఉత్పత్తికి దోహదపడుతుందని రైతులకు తెలియజేశారు. క్షేత్ర స్థాయిలో పంటను పరిశీలించిన రైతులు మిరప కాయ బరువు, కాయలో ఎక్కువ గింజలు ఉండడం పట్ల తమ సంతృప్తిని వ్యక్త పరిచారు. పొలంలో తలకాపు అధికంగా ఉండడాన్ని గమనించిన రైతులు ఎస్డబ్ల్యూ 413 మిరప రకం అధిక దిగుబడులు ఇస్తుందన్న విశ్వాసాన్ని వ్యక్త పరిచారు. ఈ క్షేత్ర స్థాయి ప్రదర్శనకు మండలంలోని నాదెండ్ల, అప్పాపురం, ఎండుగుంపాలెం, బుక్కాపురం, కనపర్రు, అమీన్ సాహెబ్ పాలెం, చందవరం, గణపవరం, తూబాడు గ్రామాలతో పాటు కోమటినేని వారిపాలెం, గుత్తావారిపాలెం, యడ్లపాడు లకు చెందిన రైతులు హాజరవగా, చిలకలూరిపేట వాసవీ ఎంటర్ప్రైజెస్ యజమాని శ్రీనివాసరావు, కంపెనీ ప్రతినిధులు జి. సాయి, ఐ. సురేందర్ రెడ్డిలు పాల్గొన్నారు.

## లింగాపూర్ రమాబాయి అంబేద్కర్ 124 వ జయంతి




లింగాపూర్ గ్రామము లింగాపూర్ మండలం కొమురం భీం (ఆసిఫాబాద్) :రామాబాయి మహిళా సంఘం ఆధ్వర్యంలో ం వ ా బ ా ం ు ు అంబేద్కర్ 124వ జయంతి చేయడం జరిగింది ఈ రమాబాయి మహిళా సంఘం అధ్యక్షురాలు కాంబ్లీ మహానంద బాయి ఉపాధ్యక్షులు దవనే కేవలబాయి. కార్యదర్శి దవనే ప్రేమిలాతాయి. రమాబాయి అంబేద్కర్ ఫోటోలకు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రిపబ్లిక్ పార్టీ ఆప్ ఇండియా రాష్ట్ర నాయకుడు వాగ్మరే అభిషేక్ మాట్లాడుతూ ప్రపంచంలో లో అతికొద్ది జ్ఞానులో తన భర్త ఒక్కరు... కానీ తాను కడు పేదరికాన్ని అనుభవిస్తూ పిడకలు చేసి ఇ ఈ అమ్ముతూ ఈ దేశంలోని 90% ఉన్న ప్రజలను తన బిడ్డగా భావించి. కడుపున పుట్టిన నలుగురు పిల్లలు అనారోగ్యంతో సరైన వైద్యం అందకపోతుంటే దుఃఖాన్ని దిగమించి భర్త చేస్తున్న ఊరులో పాలుపంచుకున్న త్యాగ మాత రమాబాయి అంబేద్కర్. ఈ దేశంలోని 90% ప్రజలు ఏమిచ్చి నీ ఋణం తీర్చుగలరు. ఈరోజు మేము తినే తిండి. కంటే బట్ట. చదివే చదువు. మేము చేసి ఉద్యోగం రాజకీయం అన్నియు మీరు పెట్టిన బిక్ష వల్లనే. ఒక ఋణం మీరు లేరని ఊహించుకుంటే మేము ఇక్కడ ఉండే వాళ్ళమో. జీవితాన్ని ఇచ్చారు తీర్చుకుంటాం. మనకోసం తాను కొవ్వొత్తుల కరిగిపోతూ సర్వశ్వాన్ని త్యాగం చేసి ఈ భూమిపై జీవించే ప్రతి జీవికి స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతృత్వాన్ని ప్రసాదించిన సమతమూర్తి మాత రమాబాయి అంబేద్కర్ గారి జయంతి ఈరోజు ఆ తండ్రి వరంపూజ్యా బోధిసత్వ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గారు ఈ భూమి మీద నేను ఎవరికైనా రుణపడి ఉన్నాను అంటే అది కేవలం నా భార్య రమాబాయి కే అన్నారు. ఆ తల్లికి ఈ దేశమే రుణపడి వుంది. ఈ కార్యక్రమంలో మగ్రే దురుపత బాయి.వాగ్మరే కౌష్య బాయి. మానే కస్తూరిబాయి. గైక్వాడ్ కమలాబాయి.మానే పల్లుబాయి . వింకరే అల్కా. దవనే దిపామాల. వాగ్మరే సవితా. పర్దే అరుణ. పాల్గొన్నారు

## మైసమ్మ జాతరను ప్రజలు విజయవంతం చేయాలి: రాష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్



మంచిర్యాల బ్యూరో, ఫిబ్రవరి 7, ప్రజాపాలన :మంచిర్యాల జిల్లా మందమర్రి మండలం బొక్కలగుట్ట సమీపంలో ఈ నెల 18 నుండి 20వ తేదీ వరకు జరుగనున్న గాంధారి ఖిల్లా మైసమ్మ జాతరను ప్రజలందరు విజయవంతం చేయాలని రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి, మైనార్టీ, వికలాంగుల, వృద్ధుల సంక్షేమశాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. సోమవారం హైదరాబాద్ లోని తన చాంబర్లో జాతర సంబంధిత గోడప్రతులను షెడ్యూల్డ్ కులాల కార్పొరేషన్ చైర్మన్ బండా శ్రీనివాస్, పోలీసు అసిస్టెంట్ కమాండర్ పుట్టా దేవిదాసు, ఆదివాసీ నాయకోపోడ్ సేవా సంఘం ప్రతినిధులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ ఈ నెల 18న గోదావరి జలాల సేకరణ, 19న భీమన్న, పోచమ్మ తల్లి, గాంధారి ఖిల్లా మైసమ్మ తల్లి పూజలు, 20న జాతర, దర్బార్ కార్యక్రమాలు ఉంటాయని, ప్రస్తుత కరోనా పరిస్థితులలో భక్తులు కొవిడ్ నిబంధనలు పాటిస్తూ హాజరై శాంతియుత వాతావరణంలో జాతర వేడుకలు జరుపుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జైలర్ కూన ఆనంద్రావు, ఆదివాసీ నాయకోపోడ్ సేవా సంఘం అధ్యక్షుడు మేనినేని రాజయ్య, ఉపాధ్యక్షుడు గంజి రాజన్న, ఉమ్మడి శంకర్, తట్ర భీమ్రావు తదితరులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్య రహిత సమాజాన్ని నిర్మిద్దాం: రూరల్ ఎస్ ఐ.. ప్రియాంక



మధిర ఫిబ్రవరి 7 ప్రజా పాలన ప్రతినిధి మధిర మండలం రూరల్ గ్రామాల్లోచేయూత మత్తు పదార్దాల బానిసల పునరావాస కేంద్రంలో రూరల్ సబ్ ఇన్స్పెటర్ ప్రియాంక బాధితులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ గంజాయి, వైటనర్, బొనేఫిక్స్ లాంటి మత్తు పదార్దాలకు బానిసలైతే కుటుంబ వ్యవస్థతో బాటు ఆర్థిక సమస్యలు మరియు సామాజిక వెనుక బాటుకు గురై కుటుంబం విచ్చిన్నం అవుతుంది అని తెలిపారు.చేయూత కేంద్రంలో బాధితులగా చేరినవారిని మరల సాధారణ స్థితికి తీసుకువస్తున్న చేయూత సిబ్బందిని అభినందించారు. ఈ అవగాహన కార్యక్రమంలో బాధితులు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సకాలంలో 70 శాతం సిలబస్ పూర్తి చేయాలి

డిఐఈఓ, శ్రీధర్ సుమన్




ఆసిఫాబాద్ జిల్లా ఫిబ్రవరి 07 (ప్రజాపాలన, ప్రతినిధి) : జిల్లాలోని ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలల అధ్యాపకులు బిజీగా తరగతులు నిర్వహించి సకాలంలో పూర్తి చేయాలని జిల్లా మాధ్యమిక విద్యాధికారి (డిఐఈఓ) శ్రీధర్ సుమన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్మీడియట్ బోర్డ్ ఆదేశాల మేరకు ఫిబ్రవరి మాసాంతం వరకు ప్రాక్టికల్స్ అభ్యసనం చేయించాలన్నారు. ప్రాక్టికల్ పరీక్షలకు గాను 70 శాతం సిలబస్ నిర్ధారించబడిందని, కళాశాలల ప్రిన్సిపాళ్లు, అధ్యాపకులు, సకాలంలో సిలబస్ పూర్తి చేసి విద్యార్థులను పరీక్షలకు సన్నద్ధం చేయాలన్నారు. సిలబస్ పూర్తి చేయించడానికి అదనపు తరగతులు నిర్వహించాలని ప్రిన్స్ పాళ్లను ఆదేశించారు.

## క్రాష్ ల్యాండింగ్ చేసినందుకు కోట్ల రూపాయల ఫైన్

(మొదటి పేజీ తరువాయి)

గ్వాలియర్ ఎయిర్ పోర్టులోని రన్ వేపై ల్యాండింగ్ అయ్యే సమయంలో ప్రమాదం చోటు చేసుకుంది. ఎయిర్ పోర్టులో ఓ కంచెను ఢీకొనడంతో విమానం పాడైంది. ఈ ఘటనలో ఎయిర్ క్రాఫ్ట్ నడుపుతున్న పైలట్ మాజిద్ అక్తర్, కోపైలట్లు శివ్ జైస్వాల్, నైబ్ తెహ సిల్దార్ దిలిప్ ద్వివేదీ స్వల్ప గాయాలతో బయటపడ్డారు. ప్రమాద తీవ్రతకు విమానంలోని కాక్ పిట్ ముందుభాగంతోపాటు ప్రొపెల్లర్ బ్లేడ్లు, ప్రొపెల్లర్ హబ్, వీల్స్ పాడయ్యాయి. ఈ వివాదంపై పైలట్ మాజిద్ స్పందిస్తూ.. డీజీసీఏ విచారణ పూర్తయ్యేంత వరకు తాను దోషిని కాదన్నారు. ప్రమాదానికి కారణమైన కంచె ఎయిర్ పోర్టులో ఉందనే విషయాన్ని ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్ (ఏటీసీ) తనకు చెప్పలేదన్నారు. గ్వాలియర్ ఏటీసీకి సంబంధించిన సూచనలు కలిగిన బ్లాక్ బాక్స్ ఎయిర్ క్రాఫ్ట్ లో లేదని.. ఫ్లయింగ్ లో 27 ఏళ్లు అనుభవం కలిగిన మాజిద్ వాపోయాడు.

# నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలి

ఆసిఫాబాద్ జిల్లా, ఫిబ్రవరి 7, ప్రజాపాలన, ప్రతినిధి : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికారం లోకి వచ్చిన తర్వాత నిరుద్యోగులకు ఉద్యోగ నోటిఫికేషన్ ఇవ్వకుండా అన్యాయం చేస్తున్నాయని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గోడిశెల కార్తీక్ అన్నారు. రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా సోమవారం ఉద్యోగ సమస్యలపై జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించి, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గోడిశెల కార్తీక్, జిల్లా అధ్యక్షుడు బోర్కుటే శ్యామ్ రావు లు, మాట్లాడుతూ దేశంలో అనేక ప్రభుత్వరంగ శాఖలలో లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్న బిజెపి ప్రభుత్వం ఉద్యోగ నోటిఫికేషన్ ఇవ్వడం లేదని, కనీస ఉపాధి అవకాశాలు కూడా కనిపించడం లేదన్నారు. దేశంలో నిరుద్యోగం పెరిగిపోతున్న బీజేపీ ప్రభుత్వం కొంచెం ఎత్తు పోకడ పోతుందని, మొన్న విడుదల చేసిన కేంద్ర బడ్జెట్ లో కూడా నిరుద్యోగులకు తీరని అన్యాయం చేసిందన్నారు. బిజెపి ప్రభుత్వం సం, కు 50 లక్షల ఉద్యోగాలు ఇస్తామన్న వి వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇక తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ భృతి ఇస్తామని మొండిచెయ్యి చూపెడుతుందని, 1 లక్షా 91వేళ ఉద్యోగాలు ఖాళీలు ఉన్నా వాటిని భర్తీ చేయడంలో సోయి లేదన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వకుండా గొర్లు, బార్లు, చీరల, పేర్లతో గందరగోళం





చేసే ప్రయత్నంలో ఉందనిఅన్నారు. జిల్లాలో ఉన్నటువంటి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 1,91 ఉద్యోగాలకు వెంటనే నోటిఫికేషన్ ఇవ్వాలని, నిరుద్యోగ భృతి హామీని అమలు చేయాలని, చనిపోయిన కుటుంబాలకు రూ 10 లక్షల ఎక్స్రేషియా ఇవ్వాలని,ఉద్యోగులకు ఉద్యోగ ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు ఆత్మకూరు సతీష్, మాలాశ్రీ, టీకానంద్, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో చేతి వేళ్లు కలవడం కష్టమేనా..?

హైదరాబాద్, ఫిబ్రవరి 7, :కాంగ్రెస్‌లో కుంపట్లు మరింత రాజుకుంటున్నాయి. నేతల మధ్య సమన్వయం కుదరడం లేదు. ఒకరి వెనుక ఒకరు.. వ్యతిరేకత జెండా ఎగురవేస్తూనే ఉన్నారు. టీపీసీసీ చీఫ్?రేవంత్?రెడ్డికి వ్యతిరేకంగా జట్టు కడుతున్నారు. మొన్నటి వరకు కొంత వరకు కలిసి వచ్చిన నేతలు మళ్లీ వేరవుతున్నారు. తాజాగా పార్టీ సీనియర్లు కూడా గాంధీభవన్‌కు దూరమయ్యారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వ వైఖరిపై కాంగ్రెస్ పార్టీ నిరసనలకు దిగుతోంది. ఇలాంటి సమయంలో రేవంత్‌కు మిగిలిన నేతలు సహకరిస్తే పార్టీ బలపడుతుందనే ఆశలు ఉన్నప్పటికీ.. ఆ పరిస్థితి కనిపించడం లేదు. ఇప్పటికే పార్టీ సీనియర్లు రేవంత్‌కు వ్యతిరేకంగా పావులు కదుపుతున్న విషయం తెలిసిందే. రేవంత్‌కు పీసీసీ పగ్గాలు అందినప్పటి నుంచీ నేతల సహకారం దొరకడం లేదు. ముందు నుంచే ఎంపీలు కోమటిరెడ్డి వెంకట్?రెడ్డి, ఉత్తమ్, టీపీసీసీ వర్కింగ్? ప్రెసిడెంట్? జగ్గారెడ్డి, మాజీ ఎంపీ వీహెచ్, ఎమ్మెల్సీ జీవన్?రెడ్డి వంటి నేతలు ఎదురుతిరుగుతూనే ఉన్నారు. ఇలాంటి సమయంలో మల్లు రవి, షబ్బీర్ అలీ, దామోదర రాజనర్సింహ, మధు యాష్కీ, సీతక్క లాంటి వారు రేవంత్‌కు ఫుల్ సపోర్ట్ ఇచ్చారు. ఆ తర్వాత పరిణామాల్లో భట్టి విక్రమార్క సైతం రేవంత్‌కు దూరమయ్యారు. అటు ఉమ్మడి మెదక్ జిల్లాలో రేవంత్ రెడ్డి తలపెట్టిన రచ్చబండ ప్రోగ్రామ్‌తో జగ్గారెడ్డి ఫైట్ మొదలైంది. రేవంత్‌ని మార్చమని సోనియాకు జగ్గారెడ్డి లేఖ రాయడం, చిన్నారెడ్డి ఆధ్వర్యంలోని క్రమశిక్షణ కమిటీ జగ్గారెడ్డిని వివరణ కోరుతామని అనడం.. గొడవను మరింత పెద్దది చేసింది. అంతేకాకుండా ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్?ఆధ్వర్యంలో జూమ్‌లో జరిగిన పీఏసీ మీటింగ్ హాట్ హాట్‌గా సాగింది. అప్పుడు జగ్గారెడ్డికి ఉమ్మడి మెదక్ జిల్లా నేతలు గీతారెడ్డి, దామోదర రాజనర్సింహా మద్దతుగా నిలిచారు.రేవంత్‌కి తొలి రోజుల్లో మద్దతుగా నిలిచిన టీపీసీసీ ఎలక్షన్ కమిటీ చైర్మన్ దామోదర రాజనర్సింహా, ఏఐసీసీ కార్యక్రమాల అమలు కమిటీ చైర్మన్ మహేశ్వర్ రెడ్డి, క్యాంపెయినింగ్ కమిటీ చైర్మన్ మధుయాష్కీ దూరమయ్యారు. అటు హుజురాబాద్? ఉప ఎన్నిక తర్వాత మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ పార్టీలో ఉన్నారా.. లేరా అన్నట్టే ఉంది. ఇప్పటి వరకు గాంధీభవన్‌కు వచ్చిన సందర్భాలు లేవు. పార్టీ కార్యక్రమాలతో పాటుగా రేవంత్?రెడ్డి మీటింగ్‌లకు కూడా అంటీముట్టనట్టుగానే ఉంటున్నారు. ఎమ్మెల్యేల్లో సీతక్క ఒక్కరే రేవంత్‌కు మద్దతుగా నిలుస్తున్నారు. మరోవైపు పీసీసీ అనుబంధ విభాగాలు కూడా చీలిపోయాయిఇటీవల కాంగ్రెస్ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంపై పార్లమెంటరీ నియోజకవర్గాల వారీగా సమీక్షా సమావేశాలను నిర్వహించగా.. మెదక్ పార్లమెంటరీ పార్టీ కాంగ్రెస్ సభ్యత్వ నమోదు సమీక్షా సమావేశానికి దామోదర రాజనర్సింహ, మాజీ మంత్రి గీతారెడ్డి, పార్టీ వర్కింగ్? ప్రెసిడెంట్? జగ్గారెడ్డి గైర్హాజరు కావడంతో నేతల మధ్య దూరం మరింత పెరిగింది. ఈ సమీక్షకు గీతారెడ్డి, దామోదర రాజనర్సింహా కూడా హాజరు కాకపోవడం చర్చకు దారితీసింది. దామోదర రాజనర్సింహ కూడా కొంత కాలంగా రేవంత్? తీరుపై అసంతృప్తితో ఉన్నారనే ప్రచారం సాగుతుండగా.. సమీక్షకు ఆయన రాకపోవడంతో మరింత బలం చేకూర్చినట్లైంది.పార్టీ ఎమ్మెల్యేలు కూడా గాంధీభవన్‌కు రావడం లేదు. కొన్ని సమావేశాల్లో సీతక్క ఒక్కరే కనిపిస్తున్నారు. అటు పొడెం వీరయ్య, శ్రీధర్?బాబు, జగ్గారెడ్డి, రాజగోపాల్?రెడ్డి దాదాపుగా కనిపించడమే లేదు. ఇక భట్టి విక్రమార్క మాత్రం సీఎల్పీకే పరిమితమవుతున్నారు. పలు అంశాల్లో రేవంత్?రెడ్డితో కాకుండా సొంత ఎజెండాను ముందుకు తెస్తున్నారు.మరోవైపు ఇటీవల రాజ్యాంగంపై కేసీఆర్ వ్యాఖ్యలకు నిరసనగా టీపీసీసీ రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలకు పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. అయినప్పటికీ పార్టీ సీనియర్లు పెద్దగా స్పందించలేదు. కొన్ని జిల్లాల్లో అనుబంధ సంఘాలకు చెందిన కొంతమంది లీడర్లు మాత్రమే పాల్గొని ముగించారు. అటు గజ్వేల్‌కు వెళ్లి రేవంత్?రెడ్డి నిరసన కార్యక్రమంలో పాల్గొనగా.. మెదక్? ఉమ్మడి జిల్లా నేతలెవ్వరూ రాలేదు. దీంతో పార్టీలో నేతల మధ్య వార్ మరోసారి హాట్? టాపిక్‌గా మారింది.

# కార్పొరేట్ టీచర్ల దుస్థితి

హైదరాబాద్, ఫిబ్రవరి 7, :కార్పొరేట్ విద్యాసంస్థల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల పరిస్థితి 'పేరు గొప్ప ఊరు దిబ్బ' అన్నట్టుగా ఉన్నది. పైకి కార్పొరేట్ విద్యాసంస్థల్లో పనిచేస్తున్నారంటూ సమాజంలో పేరుంటుంది. కానీ చాలీచాలని వేతనాలతో కుటుంబాలను పోషించుకోలేని దుస్థితి వారిది. ప్రస్తుతం పనిచేస్తున్న వారి పరిస్థితే ఇలా ఉంటే వాటిలో పనిచేసి ఇప్పుడు విధుల్లోకి తీసుకోని ఉపాధ్యాయుల దుస్థితి ఎలా ఉంటుందో ఒక్కసారి ఆలోచించండి. మానసికంగా, ఆర్థికంగా వారు ఎంత దయనీయ పరిస్థితిలో ఉంటారో అర్థం చేసుకోవచ్చు. శ్రీచైతన్య, నారాయణ విద్యాసంస్థల్లో డ్రాయింగ్, యోగా, మ్యూజిక్, డ్యాన్స్ టీచర్లుగా పనిచేసిన వారిని రెండేండ్లుగా విధుల్లోకి తీసుకోవడం లేదు. 20 ఏండ్ల నుంచి వాటిలో పనిచేస్తున్నా కనీసం కనికరం చూపడం లేదని వారు ఆవేదన వ్యక్తంచేశారు. కరోనా సాకుతో వారి జీవితాలతో ఆయా యాజమాన్యాలు చెలగాటమాడుతున్నాయి. దీంతో వందలాది కుటుంబాలు రోడ్డునపడ్డాయి. ఉపాధి లేక, జీతాల్లేక వారి బతుకులు ఛిద్రమయ్యాయి. కుటుంబాలను పోషించుకోవడానికి టీచర్లు అప్పులపాలయ్యారు. మానవతా దృక్పథంతో ఆలోచించి తమను విధుల్లోకి తీసుకోవాలంటూ శ్రీచైతన్య, నారాయణ విద్యాసంస్థల యాజమాన్యాలను వేడుకుంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం, విద్యాశాఖ స్పందించి న్యాయం చేయాలంటూ కోరుతున్నారు. ఎప్పుడు ఆయా యాజమాన్యాల నుంచి పిలుపు వస్తుందోనని ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నారు.బడుల్లో ఆటలు, పాటలుంటేనే విద్యార్థులు మానసికంగా ఎంతో ఉల్లాసంగా ఉంటారు. మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉండేందుకు క్రీడలు, డ్రాయింగ్, యోగా, మ్యూజిక్, డ్యాన్స్ దోహదపడతాయి. కార్పొరేట్ విద్యాసంస్థలంటేనే బట్టీ చదువులకు నిలయాలని పేరుంది. అయితే డ్రాయింగ్, యోగా, మ్యూజిక్, డ్యాన్స్ వంటి నేర్పించే ఉపాధ్యాయుల వల్ల అక్కడి విద్యార్థులు ఉల్లాసంగా, ఉత్సాహంగా ఉంటారు. ఇతర సబ్జెక్టులను శ్రద్ధగా వినాలన్నా, నేర్చుకోవాలన్నా, చదవాలన్నా కో కరిక్యులర్ యాక్టివిటీస్ కీలకపాత్ర పోషిస్తాయి. విద్యార్థులకు ఎంతో ప్రయోజనం ఉన్నా ఆయా ఉపాధ్యాయులను మాత్రం శ్రీచైతన్య, నారాయణ విద్యాసంస్థల యాజమాన్యాలు రెండేండ్లుగా విధుల్లోకి తీసుకోవడం లేదు. వారు లేకపోవడం వల్ల విద్యార్థులు మానసిక ఉల్లాసానికి దూరమయ్యారన్న అభిప్రాయం వినిపిస్తున్నది. ఉద్యోగాలున్నాయా? లేదా?అన్న దానిపై సరైన



సమాధానం ఇవ్వడం లేదు. అవసరమైనప్పుడు తీసుకుంటామంటూ యాజమాన్యాల నుంచి సమాధానం వస్తున్నది. దీంతో ఈ వృత్తినే నమ్ముకున్న ఆ ఉపాధ్యాయులు తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. ఉద్యోగం, జీతం లేక విలవిలలాడుతున్నారు. ఇంటిఅద్దె, కుటుంబ పోషణ, విద్యార్థుల చదువులు, వైద్య ఖర్చులు వంటి వాటికోసం డబ్బుల్లేక వడ్డీ వ్యాపారుల వద్ద అప్పులు చేస్తున్నారు. కొందరు ఈ వృత్తిని వదిలేసి సొంతూర్లకు వెళ్లి వ్యవసాయ పనులు, ఉపాధి హామీ కూలీలుగా మారుతున్నారు. ఇంకొందరు చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. శ్రీచైతన్య, నారాయణ విద్యాసంస్థల్లో డ్రాయింగ్, యోగా, మ్యూజిక్, డ్యాన్స్‌నే నేర్పించే ఉపాధ్యాయులు వందల సంఖ్యలో పనిచేశారు. వారికి నెల జీతం ఉండదు. వారంలో వారు నేర్పించే తరగతులను బట్టి జీతం ఇస్తారు. అందులోనూ ఒకే పాఠశాల లేదా కాలేజీ వరకే పరిమితం కాకుండా రెండు, మూడు బ్రాంచీల్లో విద్యార్థులకు వాటిని నేర్పించాలి. అలా నెలకు ఎన్ని తరగతులు నేర్పిస్తారో వాటి ఆధారంగా రూ.10 వేల నుంచి రూ.30 వేల వరకు జీతం తీసుకుంటారు. ఇప్పుడు వారికి ఒక్క రూపాయి జీతం రాకపోవడంతో కుంగిపోతున్నారు. బడా కార్పొరేట్ కాలేజీలు తమ ప్రతాపాన్ని చిరుద్యోగులపైన చూపడం సరికాదని వారు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. విద్యార్థుల మానసిక ఉల్లాసం, కళలు నేర్పించే ఉపాధ్యాయుల జీవితాలు, వారి కుటుంబాల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని కోరుతున్నారు.

## 9న పురపాలక శాఖ ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ రాక

ఇబ్రహీంపట్నం ఫిబ్రవరి తేది 7 ప్రజా పాలన ప్రతినిధి :ఇబ్రహీంపట్నం నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలో తీసుకెళ్లే విధంగా చేస్తున్నామని స్థానిక ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి తెలిపారులిఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోక్యాంప్ కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ మూడు మున్సిపల్ లకు కలిపి తుర్కయంజాల్ ఆదిభట్ల ఇబ్రహీంపట్నం రెండు వందల అరవై కోట్ల రూపాయలు ఖర్చుతో ఇబ్రహీంపట్నం లోని ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా గా ఎమ్మార్వో ఆఫీస్, సబ్ రిజిస్టర్, వెజ్ , నాన్ వెజ్ మార్కెట్ ప్రభుత్వ ఆస్పటల్, నుంచి



మొదలుపెట్టి అనాజ్పూర్ రోడ్డు, స్టేడియం, వాకింగ్ ట్రాక్ అంబేద్కర్ చౌరస్తా న్యూ మార్కెట్ వరకు రోడ్డు విస్తరింప చేస్తాం తేదీ 9న ఇనగ్రేషన్ రేషన్ లో భాగంగా పురపాలక శాఖ మంత్రి ఐటీ శాఖ మంత్రి కేటీఆర్, రానున్నారు రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలతో రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేయడమే లక్ష్యంగా ఎంచుకుని దళిత బంధు యువతకు నిరుద్యోగ సమస్యలు తీర్చే విధంగా టిఆర్ఎస్ పార్టీ ఎంతో కృషి చేస్తుందని ముఖ్యమంత్రి కేసీఆర్ అండ తోటి ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని రానున్న రోజుల్లో టీఆర్ఎస్ పార్టీలు పటిష్టం చేసే విధంగా కృషి చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు.



స్నేహా గ్రూప్ ఆఫ్ ఆర్గనైజేషన్స్

www.snehaclub.org
www.snehanews.com
www.ambedkartv.org
www.ambedkarrajaneethi.com

మిత్రులారా !

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ ఆర్ అంబేడ్కర్ గారి 1956 మార్చ్ 18 నాటి ఆగ్రా ప్రసంగం మరియు ఎకనమిక్ విజన్ స్ఫూర్తి తో, వారి ఆశయాల సాధనకు తన వంతు బాధ్యతగా 2001 లో డాక్టర్ కటికల శివ భాగ్యారావు IRS గారు ప్రభుత్వ ఉద్యోగం చేస్తూనే తన పే బ్యాక్ టు సొసైటీ దృక్పథంతో స్నేహా క్లబ్ ను మొదలు పెట్టి రెండు రాష్ట్రాల్లో ఉన్న సుమారు 2 లక్షల మంది బహుజనులు ఆచరణాత్మక అంబేద్కరిజం వైపు నడిచే విధంగా ఉత్సాహపరిచారు. ఈ 20 సంవత్సరాల్లో సుమారు12 కోట్ల విరాళాలతో 17 లక్షల మందికి ప్రత్యక్షంగా విద్యాభివృద్ధికి సహాయ పడి 3 వేల మంది ఉద్యోగాలు పొందేలా కృషి చేసింది. 2001లో స్నేహా క్లబ్ తో మొదలై 2020 వరకు 16 సంస్థలు గా ఎదిగి పారదర్శకంగా దిగ్విజయంగా నడుస్తున్నాయి. బహుజనులఅభివృద్దే అంబేద్కరిజం. అంబేద్కరిజాన్ని కాంక్షించే ప్రతి ఒక్కరూ ఈ దిగువ తెలిపిన సంస్థల్లో స్వచ్చందంగా సభ్యులుగా గానీ సపోర్టర్స్ గా గానీ చేరడానికి ఇదే మా ఆహ్వానం.

1. స్నేహా క్లబ్: మనల్ని మనం గౌరవించుకుంటూ ఏ ఇతర కులాన్ని గానీ, మతాన్ని గానీ, వ్యక్తిని గానీ అగౌరవ పరచకుండా /కించపరచకుండా డాక్టర్ బీ ఆర్ అంబేడ్కర్ గారు చెప్పిన పే బ్యాక్ టు సొసైటీ కి కృషి చేయడం.
2. స్నేహా మ్యారేజ్ బ్యూరో: మానవ సంబంధాలు ఆర్థిక సంబంధాల మీదే ఆధారపడుతున్న ఈ సమాజంలో తక్కువ ఖర్చుతో స్నేహా సభ్యులకు మరియు ఇతరులకు వివాహ సంబంధ బాంధవ్యాలను పరిచయం చేయడం. వివాహం నిశ్చయము అయ్యాక ఆయా కుటుంబాలు హాస్టల్ విద్యార్థులకు / పేద విద్యార్థులకు పుస్తకాలు గానీ, మంచి ఆహారాన్ని అందించేలా చూడడం.
3.స్నేహా వాణి: స్నేహా క్లబ్ నిర్వహించే సేవా కార్యక్రమాలను మరియు సభ్యులకు సంబంధించిన కవితలు, గేయాలు ప్రచురించి సాహిత్యం వైపు, సేవ వైపు ప్రోత్సహించడం కోసం ప్రారంభించిన తెలుగు మాసపత్రిక.
4.స్నేహా మ్యాక్స్: ప్రజల నుంచి అధిక వడ్డీకి అంటే 12 % నుండి 16% వరకు డిపాజిట్లు సేకరించి పేద ప్రజలకు అదే వడ్డీ రేటుతో అప్పులు ఇచ్చి వారి ఆర్థిక అభివృద్ధికి సహకరించడం.
5. స్నేహా స్ఫూర్తి చిట్ ఫండ్స్ : సభ్యులకు ఇచ్చే లాభాలను సభ్యులకు ఇస్తూ కంపెనీకి వచ్చే లాభాలను సేవా కార్యక్రమాలకు వాడుతున్న ప్రపంచ ఏకైక సంస్థ.
6. స్నేహా టీవీ : వికేంద్రీకరణ పద్ధతిలో ప్రతి ఒక్కరినీ మీడియా అధిపతులుగా చేసి ప్రజల పక్షాన నిలుస్తున్న ఏకైక టీవీ ఛానల్.
7. ప్రజాపాలన: విలేకరులను ఆయా ప్రాంతాలలో వికేంద్రీకరణ పద్ధతిలో పత్రికాధిపతులుగా చేయాలనే సంకల్పంతో ప్రారంభించిన తెలుగు దిన పత్రిక.
8. అంబేద్కర్ టీవీ ( మాస్టర్ కీ టీవీ ఛానల్) : ప్రపంచంలో మొట్టమొదటి సారిగ వికేంద్రీకరణ పద్దతిలో ప్రత్యేకంగా బహుజనుల సమస్యల మీద ఏర్పాటు చేస్తూ ప్రతి బహుజనుడిని భాగస్వామిని చేస్తున్న ఏకైక మీడియా సంస్థ.
9. రైతు ఉత్పత్తి సంస్థ ( ఫార్మర్స్ ప్రొడక్ట్స్ కంపెనీ): చిన్న, సన్నకారు రైతులయిన బహుజనులకు నాణ్యమైన విత్తనాలను, ఎరువులను సరసమైన ధరలకే అందించి వారి ఉత్పత్తులను గిట్టుబాటు ధరలకే అందేలా చేయడం.
10. మెర్కాన్ ఇండియా: సభ్యులందరికి డిస్కౌంట్ ధరలకే మెడిసిన్స్, ఇతర వైద్య సేవలను వారి ఇంటివద్దకే ( డోర్ స్టెప్ ) అందించడం.
11. 9స్టార్ ప్రొడక్ట్స్: నాణ్యమైన పచ్చళ్ళు మరియు ఇతర ఆహార ఉత్పత్తులను ఆన్ లైన్ లో బుక్ చేసుకుంటే సరసమైన ధరలకే అందించబడును.
12. మై డాక్టర్ ఛాయిస్: తెలుగు రాష్ట్రాలలో గల డాక్టర్లను అందరినీ వారి వారి విభాగాల వారిగా ఆయా ప్రాంతాల వారిగా డాక్టర్స్ వివరాలను వెబ్ సైట్ లో పొందుపరచడం.
13. స్నేహా హౌసింగ్: సభ్యులందరికీ మార్కెట్ ధరకంటే తక్కువ ధరకే ఇళ్లను (హౌసెస్) , ఇళ్ల స్థలాల ( హౌసింగ్ ప్లాట్స్)ను అందించడం.
14. అంబేద్కర్ రాజనీతి మూవ్ మెంట్: బహుజన సమస్యలను డిమాండ్స్ రూపంలో మండల, అసెంబ్లీ, జిల్లా స్థాయిల్లో చర్చా కార్యక్రమాలు నిర్వహించి బహుజనుల్లో అవగాహన కల్పించడం. ఈ డిమాండ్స్ ను ఒప్పుకునే వారిని సభ్యులుగా చేర్చుకుని డిమాండ్స్ సాధన కోసం ప్రభుత్వం మీద ప్రెజర్ గ్రూప్‌గా తయారు కావడం.
15. బహుజన బిజినెస్ పేజెస్ (ఎల్లో పేజెస్): బహుజన సాహిత్యం మీద రచయితలు రాసిన, ముద్రించిన పుస్తకాలు, బహుజనులు తయారు చేసిన వస్తువులు, బహుజనుల హీరోల , బహుజన డాక్టర్స్, లాయర్స్, బిల్డర్స్, ఆర్కిటెక్ట్, ఆర్టిస్ట్స్ సేవల వివరాలు, ఎన్జీవోలు, ప్రభుత్వ జీవో లు తదితర అంశాలను వెబ్ సైట్ లో పొందుపరచడం.
16. బహుజన బజార్: బహుజన సాహిత్యాన్ని కోరుకునే ప్రతి ఒక్కరికి వారి ఇంటికే చేర్చాలనే సంకల్పంతో అమెజాన్, ఫ్లిప్ కార్ట్ లాగా బహుజన సాహిత్యాన్ని ఆన్ లైన్ లో బుక్ చేసుకుంటే వారికి చేర్చడం. అదే విధంగా బహుజనులు తయారు చేసే ప్రొడక్ట్స్ ను బహుజనులు సపోర్ట్ చేసుకుంటే బహుజన వ్యాపారుల అభివృద్ధితో పాటు బహుజనుల ఐక్యత దేశాభివృద్ధి సాధించవచ్చు.

స్నేహా గ్రూప్ ఆఫ్ ఆర్గనైజేషన్స్

www.bahujanabusinesspages.com www.bahujanabazar.in

ప్రజాపాలన
సంపాదకీయం
మంగళవారం 08, ఫిబ్రవరి 2022

# కోకిల వెళ్లిపోయింది!

వసంతంలో కోకిల గొంతు సవరించుకుంటుంది. పంచమ శ్రుతిలో తన స్వరమాధుర్యాన్ని జనాలకు అయాచితంగానే పంచిపెడుతుంది. ఇది ప్రకృతి ధర్మం. కానీ, వసంత పంచమితో పాటూ ఆ గాన కోకిల వెళ్ళిపోయింది. ఎంత చేటుకాలం ఇది! ఎంత పాడుకాలం ఇది! మాయదారి మహమ్మారి ఇప్పటికే ఎందరెందరినో గద్దలా తన్నుకుపోయింది. మనసులకు మారాకులు వెయ్యనివ్వని ఆశ రాలుకాలం ఇది. కోకిలను పోగొట్టుకున్న అశేష సంగీతాభిమానులకు అకాల బాష్పవర్షాకాలం ఇది. 'కరోనా' కరాళకాలం మొన్నటికి మొన్న మన గానగంధర్వుడిని గల్లంతు చేసింది. అభిమానులు ఆ విషాదం నుంచి తేరుకుంటూ ఉన్నారనేలోగానే, మిగిలి ఉన్న గాన కోకిలనూ ఇప్పుడు తీసుకుపోయింది. వసంత పంచమి మరునాటి ఉదయమే అస్తమించిన గానకోకిల లతామంగేష్కర్ భారతీయ సినీసంగీత సామ్రాజ్యానికి మకుటంలేని మహారాణి. స్వతంత్ర భారతదేశంలో పుట్టిన వారిలో ఆమె స్వరఝురిలో తడిసి తరించనివారంటూ ఎవరూ ఉండరు. ఇది అతిశయోక్తి కాదు. స్వభావోక్తి మాత్రమే! ఆమె స్వరప్రస్థానం భారతదేశ స్వాతంత్ర్య ప్రస్థానంతో పాటే సాగింది. ఇన్నేళ్లలోనూ స్వాతంత్ర్య భారతం ఎన్నో ఎగుడుదిగుళ్లను చవిచూసింది గాని, లతా గాత్రం మాత్రం ఏనాడూ చెక్కుచెదరలేదు. వన్నెతరగని ఆమె స్వరమాధుర్యం దాదాపు ఏడున్నర దశాబ్దాలుగా కొన్నితరాల శ్రోతలను సేదదీర్చింది, ఊరడించింది, ఉర్రూతలూపి ఓలలాడించింది. లతా పాట ఎల్లలులేని పిల్లతెమ్మెర. ఆమె అభిమానుల్లో దేశాధినేతలు మొదలుకొని అమిత సామాన్యుల వరకు కోట్లమంది ఉన్నారు. లతా పాట గలగలల సెలయేరు. ఆమె అభిమానుల్లో ఉద్దండ పండితులూ ఉన్నారు, పరమ పామరులూ ఉన్నారు. లతా పాట జోలలూపే ఉయ్యాల. ఆమె అభిమానుల్లో పసిపిల్లలూ ఉన్నారు, పండు ముదు సళ్లూ ఉన్నారు. లతా పాట ఒక అమృత్య దార. అక్షరాలా ఆబాలగోపాలాన్నీ అలరించిన అద్భుత గానమాధుర్యం ఆమెది. భారతీయ సినీ సంగీత ప్రపంచంలో లతా మంగేష్కర్ ఒక హిమవత్ శిఖరం. సినీ సంగీత రంగంలో రాణించాలనుకునే ఔత్సాహిక గాయనీగాయకులకు ఆమె ఒక అత్యున్నత ప్రమాణం. ఆమెతో గొంతు కలిపితే చాలు, తమ జన్మ చరితార్థమైనట్లే అనుకునే యువ గాయకులు ఎందరో! ఆమె స్థాయిలో పదోవంతును అందుకోగలిగినా చాలు, తమ కెరీర్‌కు తిరుగుండదని భావించే కొత్తతరం గాయనీమణులు ఎందరో! ఆమె పాటలకు స్వరకల్పన చేసే అవకాశం దొరకడమంటే నవ తరం సంగీత దర్శకులకు అదొక హోదాచిహ్నం! ఎంచుకున్న రంగంలో అత్యున్నత శిఖరానికి చేరు కోవడం అంత ఆషామాషీ పని కాదు. ఒకసారి చేరుకున్నాక, కడవరకు ఆ స్థానాన్ని పదిలంగా కాపాడుకోవడం మరెంతటి కఠోరదీక్షతో సాధించిన ఘనత అయి ఉండాలి! ఆ ఘనత కారణంగానే దేశంలోని అత్యున్నత సత్కారమైన 'భారతరత్న' సహా అసంఖ్యాకమైన అవార్డులు, బిరుదులు, రాజ్యసభ సభ్యత్వం వంటి గౌరవ పదవులు ఆమెను కోరి మరీ వరించాయి. రాజ్యసభలో కొన సాగిన ఆరేళ్లూ రూపాయి వేతనమైనా తీసుకోకుండా సేవలందించిన అరుదైన వ్యక్తిత్వం ఆమెది. పదమూడేళ్ల పసిప్రాయంలోనే తండ్రిని కోల్పోయి, కుటుంబ భారాన్ని నెత్తికెత్తుకున్న ఒక సాదాసీదా అమ్మాయి అంచెలంచెలుగా ఎదిగి, ఎవరూ అందుకోలేనంత స్థానానికి చేరుకోవడం దాదాపు ఊహాతీతం. సినిమాను తలపించే లతా జీవితంలో ఇది వాస్తవం. తొలినాళ్లలో ఆర్థిక కష్టాలతో సతమతమవుతూనే, సంగీత సాధన కొనసాగించేది. సినీ అవకాశాల కోసం ప్రయత్నించే తొలినాళ్లలో 'పీల గొంతు' అనే పెదవి విరుపులతో తిరస్కారాలనూ ఎదుర్కొంది. తిరస్కారాలకు చిన్నబుచ్చుకుని అక్కడితోనే ఆగిపోయి ఉంటే, ఆమె లతా అయ్యేదే కాదు. పట్టువదలని దీక్షతో ముందుకు సాగడం వల్లనే ఆమె రుతువులకు అతీతమైన 'గానకోకిల' కాగలిగింది. మాతృభాష మరాఠీ, హిందీ పాటలకే పరిమితమై ఉంటే, లతా మంగేష్కర్‌కు ఇంతటి ప్రఖ్యాతి దక్కేది కాదు. ఆమె మన తెలుగు సహా అనేక భారతీయ భాషల్లో పాటలు పాడింది. అందుకే, దేశవ్యాప్తంగా మారుమూల పల్లెల్లోనూ ఆమెకు అభిమానులు ఉన్నారు. అత్యధిక సంఖ్యలో సినిమా పాటలు పాడిన గాయనిగా 1974లోనే గిన్నిస్ రికార్డు సాధించిన ఘనత ఆమెకే దక్కింది. అప్పటికే ఆమె వివిధ భాషల్లో పాతికవేల పైగా పాటలు పాడింది. శతాధిక సంగీత దర్శకుల స్వరకల్పనలకు తన గాత్రంతో ప్రాణం పోసింది. నాలుగు తరాల గాయకులతో గొంతు కలిపింది. ఐదు చిత్రాలకు సంగీతం అందించడమే కాక, 4 చిత్రాలను నిర్మించింది. తన సుదీర్ఘ ప్రస్థానంలో ఆమె అందుకోని విజయాల్లేవు. ఆమె గొంతు పలకని భావోద్వేగాలు లేవు. ఆమె గాత్రంలో ఒదగని సంగతులు లేవు. భారతదేశంలో లతా భాషాతీతంగా ప్రతి ఇంటి అభిమాన గాయని. అందుకే, ఆమె మరణవార్త యావత్ దేశాన్ని విషాదసాగరంలో ముంచేసింది. ఆమె మరణవార్త వెలువడిన మరునిమిషం నుంచే సామాజిక మాధ్యమాల్లో సంతాప సందేశాల ప్రవాహం మొదలైంది. ఆమె జ్ఞాపకాలను తలచుకుంటూ అభిమానులు ఆమె పాటల వీడియోలతో పెట్టిన పోస్టులతో సామాజిక మాధ్య మాలు హోరెత్తిపోవడం మొదలైంది. లతానే ప్రేరణగా తీసుకుని, ఆమె స్ఫూర్తితోనే సినీసంగీత రంగంలోకి అడుగుపెట్టిన సంగీత కళాకారులంతా ఆమె మరణవార్తకు కన్నీరు మున్నీరయిన దృశ్యా లను టీవీల్లో చూసిన అభిమానులూ కన్నీటి పర్యంతమయ్యారు. భారతీయ సినీ సంగీతరంగంలో ఎందరో గాయనీమణులు ఉన్నా, లతా మంగేష్కర్‌ది ఒక అత్యున్నత ప్రత్యేకస్థానం. ఇప్పుడది ఖాళీ అయిపోయింది. దానినెవరూ ఎప్పటికీ భర్తీ చేయలేరు!

# ఉద్దండులున్నా... తిండిగింజల్లేవు!



శ్రీలంక ప్రజలు ఇప్పుడు ఆకలితో అలమటిస్తున్నారు. ధరలు పెరగటం అటుంచి, కొనేందుకు కూడా నిత్యావసర వస్తువులు కనిపించడం లేదు. చివరకు ఆహార అత్యయిక పరిస్థితి విధించాల్సి వచ్చింది. ఇప్పుడు శ్రీలంకకు కావలసింది హిట్లర్ కాదు... మండేలా! శ్రీలంకలోని ప్రజాస్వామిక వ్యవస్థలు స్వేచ్ఛగా, దృఢంగా, స్వతంత్రంగా పనిచేసేందుకు వీలైన అనుకూలతలు ఏర్పడాలి. ప్రస్తుతం ఉపయుక్తమైన ఆలోచన ఏమిటంటే ఎస్.ఎల్.పి.పి. లేదా ఆ పార్టీ నాయకుడు రాజపక్సే తన పాలనా యంత్రాంగపు విధానపరమైన భారీ తప్పిదాలను, రాజకీయ వైఫల్యాలను అధ్యయనం చేయడానికి తక్షణం ఉద్యుక్తులవడం! ఎన్నికలకు ముందు శ్రీలంక తన ప్రజలకు గొప్ప శ్రేయస్సును, వైభవాన్ని దృగ్గోచరం చేసింది. ఆ వాగ్దానానికి 60 లక్షల 90 వేల మంది ప్రజలు ఓటు వేశారు. అయితే ప్రభుత్వం ఏర్పరిచి న రెండేళ్లలోనే ప్రతి ఒక్కరికీ వాస్తవం ఏమిటో అనుభవంలోకి వచ్చింది. ఆర్థికంగా బరువు. ఆహారం కరువు. వంట గ్యాసు మొదలు పాలపొడి వరకు, విదేశీ మారకద్రవ్యం నుంచి ముడి చమురు వరకు అన్నింటికీ కొరతే! ఇప్పుడిక విద్యుత్ కోతలు కూడా మొదలయ్యాయి. ఆలస్యమైన స్థానిక, ప్రాదేశిక ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం ధైర్యం కూడగట్టు కోలేకపోతోంది. ఎన్నికల్లో ఇచ్చేందుకు వాగ్దానాలు ఉన్నట్లే, ఎన్నికలు నిర్వహించలేకపోవడానికి ఇప్పుడు చూపించేందుకు కారణాలూ ఉండొచ్చు. అయితే కోవిడ్‌ను కారణంగా చూపడానికి శ్రీలంక ప్రభు త్వానికి ముఖం చెల్లుబాటు అయ్యే పరిస్థితి లేదు. తొలి వేవ్ కోవిడ్ తీవ్రంగా ప్రబలుతున్న సమయంలోనే దీర్ఘకాల లాక్‌డౌన్ అనంతరం 2020 ఆగస్టులో శ్రీలంక పార్లమెంటు ఎన్నికలు జరిగాయి. వైరస్‌లతో సహజీవనం అలవాటైంది. ఆహార కొరత, అర్ధాకలి కూడా శ్రీలంకలో ఇప్పుడు సర్వసాధారణమైన విషయాలు. వాస్తవానికి శ్రీలంక పరిస్థితి ప్రపంచదేశాల ఊహకే అందనంత దయనీయంగా ఉంది. విదేశీ మారక ద్రవ్య నిల్వల్ని పొదుపుగా వాడు కోవడం కోసం పప్పులు, ఉప్పుల దిగుమతుల్ని కూడా ప్రభుత్వం నియంత్రించుకోవడంతో శ్రీలంక ప్రజలు ఆకలితో అలమటించవలసి వస్తోంది. చివరికి ఆహార అత్యయిక స్థితి విధించాల్సి వచ్చింది. ఈ తాజా దుఃస్థితికి మూడేళ్ల క్రితం నాటి ఉగ్రదాడులు నాంది పలికాయనీ, దాడుల కారణంగా శ్రీలంక పర్యాటకరంగం తన ప్రాభవాన్ని కోల్పోయి దేశ ఆర్థిక స్థితి క్షీణించిందనీ, ఆ తర్వాత కరోనా వచ్చి దేశాన్ని క్రుంగదీసిందనీ ఎన్ని కారణాలు చెప్పుకున్నా... పాలకుల రాజకీయ ప్రయోజనాలు దివాళా వైపు నడిపించాయన్నది వాస్తవం. ఇప్పుడిక ఉపయుక్తమైన ఆలోచన ఏమిటంటే ఎస్.ఎల్.పి.పి. లేదా ఆ పార్టీ నాయకుడు రాజపక్సే తన పాలనా యంత్రాంగపు విధానపరమైన భారీ తప్పిదాలను, రాజకీయ వైఫల్యాలను అధ్య యనం చేయడానికి తక్షణం ఉద్యుక్తులవడం! అందువల్ల ప్రభుత్వం తన తప్పుల నుంచి తను నేర్చుకుంటుంది. అధికసంఖ్యాక జాతుల మత జాతీయవాదులను కలుపుకొని పని చేయడానికి పరిమితులు ఉండనే ఉంటాయి. 'అపకీర్తిపరుల అంతిమ ఆశ్రయం దేశభక్తి' అని సుప్రసిద్ధ ఆంగ్ల రచయిత శామ్యూల్ జాన్సన్ 1745లో అన్న మాటకు ఇక్కడ చక్కగా అన్వయం కుదురుతుంది. శామ్యూల్‌కు కానీ, ఇతర రాజకీయ సిద్ధాంతకర్తలకు కానీ నాడైనా, నేడైనా ఉన్న గమనింపు ఒకటే. పాలనలోని స్వప్రయోజన ప్రయత్నాలను కప్పిపుచ్చుకోడానికి, ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల దృష్టి నుంచి మళ్లించడానికి నాయకులు తమ మత, జాతీయ వాదాన్ని రాజకీయ గుర్తింపుగా సంధిస్తారని! దురదృష్టవశాత్తూ శ్రీలంక కూడా ఇదే విధమైన స్వార్థ రాజకీయ వ్యూహాలకు గురవుతూ వస్తోంది. అంతర్యుద్ధానంతర కాలంలో 2010 నుంచి 2014 వరకు, 2019 నుంచి నేటి వరకు రాజకీయ అధికారం కోసం నాయకులు శ్రీలంక సమాజంలో విభజనల్ని అధికం చేశారు. శ్రీలంకలోని పాలనాపరమైన విధానాలు ఎప్పుడు చర్చకు వచ్చినా బ్రిటిష్ సామ్రాజ్యవాదుల 'విభజించు-పాలించు' విధానమే వాటికి పూర్వరంగంగా వక్తల అభిప్రాయాలు వెల్లడవుతాయి. ప్రపంచంలోని అన్ని వలస ప్రాంతాలను పాలించినట్లే బ్రిటిష్ ఆనాటి సిలోన్‌ను కూడా తన విభజన రాజకీయాలతో అదుపులో ఉంచు కుంది. శ్రీలంకలోని విభజన రాజకీయాలను అర్థం చేసుకోవడానికి మరీ అంతగా చరిత్రలోకి వెళ్లిపోనవసరం లేదు. 2015 నాటి ఎన్నికలు చెప్పిందీ, భవిష్యత్తులో జరగబోయే ఎన్నికలు చెప్పబోయేదీ ఒకటే.

జాతుల మత జాతీయవాదం ఎంత దృఢంగా ఉన్నప్పటికీ... అసమర్థ పాలనను, ఆర్థిక అస్తవ్యస్థతను భరించడానికి ప్రజలకు ఒక పరిమితి ఉంటుందని! దీనిని అర్థం చేసుకోడానికి మూడు పాఠాలు అవసరం. ఒకటో పాఠం. దృఢమైన జాతుల%--%మతజాతీయవాదం అన్నది లక్ష్యాన్ని సాధించే విధానాలకు, వివేకవంతమైన పాలనకు ప్రత్యా మ్నాయం కాబోదు. శ్రీలంకను నడుపుతున్నది సైన్యం కాదు. ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వం. నిజానికి ఒకప్పుడు శ్రీలంక సైన్యం ప్రపంచం లోనే అత్యుత్తమమైనదిగా మన్ననలు పొందేది. ఐక్యరాజ్య సమితి శాంతి పరిరక్షక దళంలో ప్రధాన పాత్రను పోషించేది. యుద్ధ విద్యల్లో ఆరితేరిన ప్రపంచ దేశాల సైన్యంలో ప్రముఖమైనది. దేశంలో మానవ హక్కులను హరించి వేస్తోందన్న సందేహాలు మొదలయ్యే వరకు సైన్యంపై శ్రీలంకలో విశ్వాసం ఉండేది. ఏమైనా సైన్యం వంటి వ్యవస్థ వెనుక ఒక ప్రయోజనం, ప్రాధాన్యం ఉంటాయి. వాటిని పాలకులు తగ్గించడం అంటే వ్యవస్థను, తద్వారా దేశాన్ని బలహీనపరచడమే. సైన్యాన్ని అడ్డుపెట్టుకుని పాలించాలని చూసే ప్రయత్నాలను ప్రజలు తప్పక తిప్పికొడతారు. పాలకులు పాలనకు! సైనికులు రక్షణకు! అంతే. సైనిక రక్షణ.. ప్రజా ప్రయోజనాలకే తప్ప, ప్రజా వ్యతిరేక పాలనా విధానాలకు కాదని పాలకులు గ్రహించాలి. రైతులు రసాయన ఎరువులతో సేద్యం చేయకుండా చూడాలని శ్రీలంక ప్రభుత్వం నుంచి సైన్యానికి కొంతకాలం క్రితమే ఆదేశాలు అందాయి. విదేశీ మారక ద్రవ్యాన్ని ఎన్ని విధాలుగా వీలైతే అన్ని విధాలుగా ఆదా చేయాలన్న తొందరపాటుతో గత ఏడాది మార్చిలో రాజపక్సే ప్రభుత్వం రసాయనాలు, పురుగుమందుల వినియోగంపై నిషేధం విధించి దేశాన్ని సైన్యం అదుపుతో 'హరితసాగు' పేరిట సేంద్రియ వ్యవసాయం వైపు మళ్లించే ప్రయత్నం చేసింది. సేంద్రియ వ్యవసాయానికి భూములు సిద్ధంగా లేకపోవడంతో దిగుబడులు తగ్గి ఆహార కొరత ఏర్పడింది. అయినా పదాతి దళాలతో, భారీ ఫిరం గులతో బలవంతంగా సేంద్రియ వ్యవసాయం చేయించడం ఏంటి? శ్రీలంక అనే పురాతన ప్రజాస్వామ్య వ్యవస్థకు ఇప్పుడు పూర్వ అధ్య క్షుడు ప్రేమదాస అనుసరించిన 'సంప్రదింపులు%--%రాజీ%--%ఏకాభి ప్రాయం' అనే విధానం ఎంతైనా అవసరం. నైపుణ్య సామర్థ్యాలు ఉన్న పాలకపక్షం, పాలక కుటుంబం, శక్తిమంతమైన సైనికాధికారులు, రక్షణ దళపతులు నడుపుతున్న దేశంలో ఆర్థికంగానైనా, ఆహారానికైనా ఇంతటి కొరత ఎందుకు ఉండాలి?! ఇప్పుడు కావల సింది హిట్లర్ కాదు. మండేలా! ప్రజాస్వామిక వ్యవస్థలు స్వేచ్ఛగా, దృఢంగా పనిచేసేందుకు వీలైన అనుకూలతలు ఉండాలి. రెండవ పాఠం. ప్రతి సమస్యకూ సైన్యమే సమాధానం కాదు. పాలనాపరమైన నిర్ణయాలనేవి విధానాలను అనుసరించి జరగాలి తప్ప, రాజకీయ ఉద్దేశాలతో కాదు. శ్రీలంక ప్రస్తుత ఆర్థిక సంక్షోభానికి పాలనా యంత్రాంగం తీసుకున్న రెండు కీలక రాజకీయ నిర్ణ యాలే కారణం. అంతే తప్ప కోవిడ్%--%19 వైరస్ కానీ, వైరస్ ఉత్పరి వర్తనాలు కానీ కాదు. మునుపటి ప్రభుత్వం విధించిన పన్నులను రద్దు చేస్తూ 2019 డిసెంబరులో ప్రస్తుత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం తీవ్ర ప్రతికూల ప్రభావాలను చూపించింది. సాటి దేశాలతో పోలిస్తే అతి తక్కువ పన్ను రాబడులు ఉన్న దేశం శ్రీలంక. ఆ కాస్త కూడా ప్రభుత్వం రద్దు చేయడమో, తగ్గించడమో చేసింది. ఇప్పుడు బంగ్లా దేశ్‌ను చెయ్యి చాస్తోంది. ఇక రెండో ప్రతికూల నిర్ణయం, గత ఏడాది రాత్రికిరాత్రి రసాయన ఎరువుల వాడకంపై నిషేధం విధించడం. ఈ నిర్ణయాల కారణంగా ప్రజలు సైతం అప్పుల్లో కూరుకుపోయారు. తినడానికి అప్పు చేయడం... అప్పు తీర్చడానికి వస్తులు ఉండటం! వంట గ్యాసు, పాలపొడి, మందుల వంటి నిత్యావసర వస్తువుల ధరలు పెరిగేమాట అటుంచి, కొనేందుకు కూడా కనిపించడం లేదు. వంట దిగుబడులు పూర్తిగా పడిపోయాయి. గ్రామీణ రైతులదీ, పట్టణ వినియోగదారులదీ ఒకే పరిస్థితి. ఆర్థిక వేత్తలు, విధాన నిపుణుల సలహాలను రాజకీయ నాయకులు పెడ చెవిన పెట్టడం వల్లనే శ్రీలంకలో నేడు ఇంత అలజడి, పేదరికం. ప్రభుత్వం నమ్మబలికింది ఒకటి. ప్రజలకు దక్కుతున్నది మరొకటి! మూడో పాఠం. రోమ్ నిర్మాణం ఒక రోజులో జరగలేదు. శ్రీలంకకు షాక్‌లు మాత్రమే ఉండి, థెరపీలు లేని షాక్ థెరపీ అవసరం లేదు.

# నిత్యాధునికుడు

'మనమంతా గొగోల్ ఒవర్ కోట్ నుండి రాలిపడ్డ వాళ్లమే' అని డాస్టొయెవ్‌స్కీ అన్నాడంటారు. జారిస్టు ప్రభుత్వ సర్వీసు నుంచి మొదలు పెట్టిన గొగోల్, సామాన్యుల జీవితాల్లోని అసంబద్ధతను ఎత్తి చూపాడు. ఉన్నత వర్గం నుంచి వచ్చిన టాల్‌స్టాయ్, మనిషికి ఉండాల్సిన నైతిక విలువలమీదా, క్రైస్తవ మూల సూత్రాలమీదా దృష్టి పెట్టాడు. మరణదండనను తప్పించుకొని బయటపడ్డ డాస్టొయెవ్‌స్కీ, మానవక్షోభ విధించే శిక్షను అనుభవిస్తూ, చీకటి కోణాల అంచులలో సంచరించాడు. ఆడంబరాలనీ, నేలవిడిచి సాము చెయ్యడాన్నీ, మేధో ప్రదర్శననీ అసహ్యించుకున్న ఛెఖోవ్, సిసలైన రైతుబిడ్డ కాకపోయినా గ్రామీణ జీవితాన్ని అతి దగ్గరగా చూసిన వాడు. అందుకే తన కథల్లో కర్షకుల్ని కష్టజీవుల సమూ హంగా కాకుండా చీమూ నెత్తురూ ఉన్న, నిర్దిష్టమైన వేర్వేరు స్వభావాలు కలిగిన మనుష్యులుగా చిత్రించాడం టారు. ఒక స్నేహితుడికి రాసిన ఉత్తరంలో – "నువ్వు ఎవరి పక్షం అని కొందరు మిత్రులు అడుగుతున్నారు. అబద్ధాల్ని ఎండగట్టడం, నిజాల్ని వెలికితీయడం కన్నా పెద్ద సామాజిక ప్రయోజనం ఏదైనా ఉంటుందా?'' అంటాడు. సామాన్యుల జీవితాల్లోని అతి సామాన్య సంఘటనలను తీసుకొని అన్ని రకాల పాఠకులూ కథాంశంతో మమేకం చెందగలిగేట్టు రాసిన వాడు ఛెఖోవ్. మనిషి, సమాజం ఎలా ఉండాలి? ఎలా ఉంటే బాగుంటుంది?– అనే ప్రశ్నల జోలికి పోకుండా ఇప్పుడెలా ఉన్నాం? ఎందుకలా ఉన్నాం? అనే ప్రశ్నలకు ఛెఖోవ్ తన రచనల్లో ఎక్కువ ప్రాధాన్యతను కల్పించాడనిపిస్తుంది. సాధారణ సంఘటనల వెనుక లోతైన జీవిత సత్యాలు ఉండవచ్చని కూడా అనిపిస్తుంది అతని కథలు చదివితే. ఆ విధంగా అతను ఆధునికుడు. కథా రచనకు ఒక విశిష్టమైన ఒరవడిని సృష్టించి, ప్రపంచ సాహిత్యంలో శాశ్వత స్థానాన్ని సంపాదించుకున్న నిత్యాధునికుడు. చాసోని చదివినప్పుడల్లా మనకు ఛెఖోవ్ కథలు గుర్తు కొస్తాయి. 'ఎందుకుపారేస్తాను నాన్నా?' అనే చాసో కథనే చూడండి. సిద్ధాంతాలు, పరిష్కారాలు, ప్రచారం – వీటికన్న జీవితం మీద ఎక్కువ దృష్టి పెట్టారు ఛెఖోవ్, చాసోలు అనిపిస్తుంది. ఆ మాటకొస్తే కొ.కు. తొలిరోజుల కథలు కూడా ఈ కోవకే చెందుతాయి. 'ఛెఖోవ్ రచనల్లోని విషాదాన్ని సంపూర్ణంగా అవగతం చేసుకోవడం, అతను పండించే హాస్యాన్ని ఆస్వాదించిన ప్పుడే సాధ్యపడుతుంది' అంటాడు నొబొకోవ్. విషాదభరిత మైన హాస్యంనుండి జీవితపు సంక్లిష్టతలూ, అసంబద్ధతలూ, అన్యాయాలూ ఆవిష్కరింపబడతాయి. ఈ సంగతి గొగోల్‌కి తెలుసుబీ చార్లీ చాప్లిన్‌కి తెలుసు. హాస్యాన్నీ, విషాదాన్నీ ఏకకాలంలో అందించగల విశిష్టతను సంతరించుకున్నవాడు మన రావిశాస్త్రి. రెండు రసాల్ని మిళితంచేసి ఆవిష్కరించే ఈ ఉత్పత్తికి 'రసన' అని నామకరణం కూడా చేశాడు శ్రీశ్రీ – 'ఆరు సారా కథలు' కోసం రాసిన ముందుమాటలో. రావిశాస్త్రి మీద ఛెఖోవ్ బలమైన ముద్ర వేసేదనడానికి చాలా తార్కాణాలున్నాయి. సారో కథల ముందుమాటలో 'ఇన్ ద గలీ' అనే ఛెఖోవ్ కథలోని బండివాడి మాటల్ని ఆయన గుర్తుచేసుకోవడం, తీవ్రమైన నిద్రలేమికి గురైన పదమూడేళ్ల పనమ్మాయి వార్కా, యజమాని బిడ్డను చంపిన కథ 'స్లీపీ'ని మిత్రులకు వివరిస్తూ, దుఃఖం పట్టలేక భోరున ఏడవడం – ఇవేవీకూడా కాకతాళీయం కాజాలవు. ముఖ్యంగా మనుష్యుల విషయంలో – ఏదీ కూడా పైకి కనిపిచేంత సరళంగా ఉండబోదనీ, జీవితం సిద్ధాంతాలను అనుసరిం చదనీ, సిద్ధాంతాలే జీవి తాన్ని అంచనావేసే ప్రయత్నాలు చేస్తూ తరచూ విఫలం అవుతూంటాయనీ, వాస్తవికత నలుపు–తెలుపులలో ఇమడదనీ– ఆధునిక అనుభవాలు చెబుతున్నాయి. ఈ సంగతిని ఛెఖోవ్ ముందు గానే పసిగట్టినట్లుంది. ఛెఖోవ్‌నూ, ఆధునిక తెలుగు సాహిత్యంపై ఆయన ప్రభావాన్నీ గుర్తుచేసుకుటున్న సందర్భంలో– ఉద్యమాల ఊపిరినీ, అస్తిత్వవాదాల స్పష్టతనూ అందిపుచ్చుకున్న నేటి తరపు రచయితలు సమాజపు సంక్లిష్టతమీదా, మానవ సంఘర్షణమీదా, తద్వారా పేరుకుపోయే జీవితానుభవపు పొరలమీదా మరింతగా దృష్టి సారించాలేమో అనిపిస్తున్నది. అంతేకాదు, ఇన్నాళ్లూ కేంద్రంగా ఉంటూవచ్చిన దృక్కోణం పరిధిగానూ, అంచుల వెంట ఉండిపోయిన బతుకులు కేంద్ర బిందువుగానూ మారుతోన్న నేటి సంధికాలంలో అభ్యుదయ కాముకులం అనుకొనేవారు కొత్త శక్తులను ఆహ్వానించాలి. ఇందుకుగాను రచయితలూ, కళాకారులూ బహుశా వాస్తవికతను ప్రతిబింబిస్తూనే వంతెనలను నిర్మించాలి.

## ఖబర్దార్ గుండాలరా మా జోలికొస్తే భూస్థాపితం చేస్తాం



ఇబ్రహీంపట్నం ఫిబ్రవరి 7 ప్రజాపాలన ప్రతినిధి :ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మంచాల మండలం చెన్నారెడ్డి గూడ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు నిన్న సాయంత్రం సభ్యత్వ నమోదు చేస్తున్న సందర్భంగా టీఆర్ఎస్ పార్టీకి చెందిన కార్యకర్తలు కాంగ్రెస్ నాయకులు వంగల బుగ్గ రాములు పై దాడి చేసి గాయపరిచారు,ఈ విషయం తెలుసుకున్న ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్రెడ్డి నిరంజన్ రెడ్డి ఇబ్రహీంపట్నం లోని ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకుని పరామర్శించి కుటుంబ సభ్యులను కలిసి ఓదార్చి ధైర్యం చెప్పారు.

## శ్రీ కరిగిరి వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్నా ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి



మేడిపల్లి, ఫిబ్రవరి 7 (ప్రజాపాలన ప్రతినిధి): ఉప్పల్లోని శ్రీ కరిగిరి వెంకటేశ్వర స్వామి దేవాలయంలో స్వామివారి బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహించారు. ఈ బ్రహ్మోత్సవ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గం ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు జనంపల్లి వెంకటేశ్వర్ రెడ్డి, బద్దం భాస్కర్ రెడ్డి,పిట్టల నరేష్ ముదిరాజ్,ఉప్పల్ డివిజన్ అధ్యక్షులు వేముల సంతోష్ రెడ్డి ,చిల్కానగర్ డివిజన్ అధ్యక్షులు పల్లె నర్సింగ్ రావు,కొంపల్లి రవీందర్ ముదిరాజ్,టంటం వీరేశం,గుడి మధుసుధన్ రెడ్డి,ఈరెల్లి రవీందర్ రెడ్డి,చిల్కానగర్ డివిజన్ మాజీ అధ్యక్షులు చేర్యాల శ్రీనివాస్,వేముల పరమేష్,మైనారిటీ అధ్యక్షులు ఎస్ కె అబ్బు భాయ్,కొంపల్లి రాజుముదిరాజ్,చిల్కానగర్-ఉప్పల్ డివిజన్ల యూత్ అధ్యక్షులు సీత రాజు యాదవ్,అరటికాయల వంశీకృష్ణ ముదిరాజ్, చిలుగురి శ్రీకాంత్, బండి లింగన్న,మధు,వలబోజు శ్రీకాంత్ చారి, కృష్ణమాచారి తదితరులు పాల్గొన్నారు.

## ఆళ్ళపాడు ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనం పరిశీలించిన సర్పంచ్ మర్రి తిరుపతిరావు



బోనకల్, ఫిబ్రవరి 7 ప్రజా పాలన ప్రతినిధి:బోనకల్ మండలం అళ్లపాడు గ్రామం కె వి ఎం జెడ్ పి ఎస్ ఎస్ స్కూల్ లో సోమవారం సర్పంచ్ మర్రి తిరుపతిరావు మధ్యాహ్న భోజనం పరిశీలన చేయడం జరిగింది. ప్రతి రోజు ఇచ్చే వారి మేనును ఏలా ఉంటుందో పిల్లలను అడిగి తేలుసు కోని మేన్ ప్రకారం ఇవ్వాలని మధ్యాహ్నం భోజనం కార్మికులను కోరారు. వారు ప్రభుత్వం నుంచి వచ్చే మధ్యాహ్న భోజన బిల్లలు రావటం లేదని, మేము అప్పులు చేసి పేడు తున్నామని, ఆప్పుకూడ ఇవ్వటం లేదని వారు ఆవేదన వ్యక్తం చేసినారు. సర్పంచ్ మర్రి తిరుపతిరావు మాట్లాడుతు ప్రభుత్వం నుంచి రావాల్సిన బిల్లు లు వేంటనే మంజూరు చేయాలని బిల్లు లు సకాలంలో చేల్లిస్తే పిల్లలకు రోజువారి మేన్ క్రమ తప్పకుండా ఉంటుందని బిల్లు లు సకాలంలో చేల్లించి పేండింగులేకుండ ఉంటే రోజు వారి మేన్ ను ఆదిక కమించవచ్చు అని వేంటనే మధ్యాహ్న భోజనం బిల్లు లు విడుదల చేయాలని సర్పంచ్ మర్రి తిరుపతిరావు ప్రభుత్వం న్ని కొరుకు తున్నారు. కార్యక్రమంలో హెచ్ఎం రమేష్ , పి ఈ టి మాధవరావు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## బోనకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మాదకద్రవ్యాల పై అవగాహన సదస్సు

**ముఖ్యఅతిథిగా మధిర ఎక్సైజ్ సిఐ కె నాగేశ్వరరావు**



బోనకల్: ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులతో యువత పై మాదకద్రవ్యాల ప్రభావం మరియు డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్చేందుకు యువత పాత్ర పై అవగాహన సదస్సు ఎక్సైజ్ మరియు పోలీస్ శాఖల ఆద్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్న మధిర ఎక్సైజ్ సి.ఐ కె నాగేశ్వర్ రావు మాట్లాడుతూ డ్రగ్స్ వినియోగం వల్ల యువత భవిష్యత్తు పై కలిగే అనర్థాల మరియు వాటికి బానిసగురి కావడం వలన వారి భావిషత్తు పై పడే దుష్ప్రభావాలను గురించి వివరించి ప్రతి విద్యార్థి ఎటువంటి పెడదారి పట్టకుండా మంచిగా చదువుకొని జీవితంలో ఉన్నతంగా ఎదగాలని మానసికంగా దృడంగా ఉండటంతో పాటు డ్రగ్స్ మరియు ఇతర మాదకద్రవ్యాల పై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బోనకల్ ఎస్ఐ కవిత,ఎక్సైజ్ ఎస్ ఐ శార్వాణి, కళాశాల ఇన్చార్జ్ ప్రిన్సిపల్ జోనాధన్ బాబు, మధిర లేబర్ ఆఫీసర్ చందర్, బోనకల్ సర్పంచ్ సైదా నాయక్, ఉప సర్పంచ్ రాఘవ్ గౌడ్ కళాశాల సిబ్బంది మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతో డ్రగ్, గంజాయి, గుడుంబాను అరికట్టాలి: జిల్లా కలెక్టర్ భారతి హెూళ్ళికేరి



మంచిర్యాల బ్యూరో, ఫిబ్రవరి 7, ప్రజాపాలన : కుటుంబాలు రోడ్డున పడేందుకు కారణమైన డ్రగ్స్, గంజాయి, గుడుంబా వినియోగం నియంత్రించడంలో అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ భారతి హెూళ్ళికేరి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, ట్రైనీ కలెక్టర్ ప్రతిభా సింగ్, ఎ.సి.పి. సాధన రష్మి పెరుమాల్ తో కలిసి మాదకద్రవ్యాలు, గంజాయి, గుడుంబా నిర్మూలనకు జిల్లా మద్యపాన నిషేద, ఆబ్కారీ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి సమన్వయ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 44 శాతం అడవులు ఉన్న జిల్లాలో గంజాయి సాగుతో పాటు గుడుంబా తయారు చేసి సరఫరా చేయడంతో పాటు చాలా మంది వినియోగించి మత్తుకు బానిసలై తమ జీవితాలను కోల్పోతున్నారని అన్నారు. మారుమూల కుగ్రామాల పరిసరాల ప్రాంతాలలోని అటవీ భూములు, ఆర్.ఓ.ఎఫ్.ఆర్. పట్టా క్రిందకు వచ్చు భూములలో అక్రమంగా గంజాయి సాగు చేయడంతో పాటు గుడుంబా తయారు చేసి గుట్టుగా సరఫరా చేస్తున్నారని, పోలీసు, రెవెన్యూ, ఎక్సైజ్, పంచాయతీరాజ్, అటవీ శాఖల సమన్వయంతో అప్రమత్తంగా ఉండి, సాంకేతికతను పూర్తి స్థాయిలో వినియోగించి గ్రామ స్థాయిలోనే అరికట్టే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు., గ్రామాలలో మత్తు పదార్థాల వినియోగం, కలిగే నష్టాలపై ప్రజలకు అవగాహన సదస్సులు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఎ.సి.పి. మాట్లాడుతూ దేశ భవిష్యత్తు యువతపై ఆధారపడి ఉందని, యువత చెడుమార్గాలలోకి వెళ్ళకుండా తల్లిదండ్రులు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. వీటితో పాటు కొకైన, హెరాయిన్ ఇతరత్రా మాదకద్రవ్యాల అక్రమ రవాణాకు పాల్పడినా, విక్రయాలు జరిపినా వారిపై పి.డి. యాక్టు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. మంచిర్యాలను మాదకద్రవ్య రహిత జిల్లాగా తీర్చిదిద్దడంలో పోలీసు శాఖ ఎల్లప్పుడూ సహాయ, సహకారాలు అందిస్తుందని తెలిపారు.ఈ కారక్రమంలో జిల్లా మద్యపాన నిషేద, ఆబ్కారీ శాఖ అధికారి పి.శ్రీధర్, జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి నరేందర్, మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు వేణు, శ్యామలాదేవి, మున్సిపల్ కమీషనర్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## హ్యాపీ సూపర్ మార్కెట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే బేతి సుభాస్ రెడ్డి



మేడిపల్లి, ఫిబ్రవరి 7 (ప్రజాపాలన ప్రతినిధి) :ఉప్పల్ డివిజన్ పద్మావతి కాలనీలో కాలనీ ఉపాధ్యక్షులు మేకల వేణుగోపాల్ రెడ్డి నూతనంగా ఏర్పాటు చేసిన హ్యాపీ సూపర్ మార్కెట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి పాల్గొని స్థానిక నాయకులతో కలసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం నిర్వాహకులు వేణుగోపాల్ రెడ్డి ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛము అందజేసి శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో తెరాస నాయకులు జనంపల్లి వెంకటేశ్వర్ రెడ్డి,బద్దం భాస్కర్ రెడ్డి,పిట్టల నరేష్ ముదిరాజ్,ఉప్పల్ డివిజన్ అధ్యక్షులు వేముల సంతోష్ రెడ్డి ,చిల్కానగర్ డివిజన్ అధ్యక్షులు పల్లె నర్సింగ్ రావు,కొంపల్లి రవీందర్ ముదిరాజ్,టంటం వీరేశం,గుడి మధుసుధన్ రెడ్డి,ఈరెల్లి రవీందర్ రెడ్డి,చిల్కానగర్ డివిజన్ మాజీ అధ్యక్షులు చేర్యాల శ్రీనివాస్,వేముల పరమేష్,మైనారిటీ అధ్యక్షులు %ాఖ% అబ్బు భాయ్,కొంపల్లి రాజు ముదిరాజ్,చిల్కానగర్-ఉప్పల్ డివిజన్ల యూత్ అధ్యక్షులు సీత రాజు యాదవ్,అరటికాయల వంశీకృష్ణ ముదిరాజ్, చిలుగురి శ్రీకాంత్, బండి లింగన్న,మధు,వలబోజు శ్రీకాంత్ చారి, కృష్ణమాచారి తదితరులు పాల్గొన్నారు.

## బోనకల్ తహాశీల్దార్ కార్యాలయం ముందు గ్రామ రెవెన్యూ సహాయకుల నిరసన



బోనకల్, ఫిబ్రవరి 7 ప్రజా పాలన ప్రతినిధి:తెలంగాణ గ్రామ రెవెన్యూ సహాయకుల ఐక్య కార్యాచరణ కమిటీ పిలుపు మేరకు ఖమ్మం జిల్లా బోనకల్ మండల వీఆర్ఏల అధ్యక్షులు మర్శకట్ల సుధాకర్ ,కార్యదర్శి మరీదు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో బోనకల్ మండల తహాశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు.ముఖ్యమంత్రి కే సి ఆర్ అసెంబ్లీ లో ప్రకటించిన విధంగా వీఆర్ఏ లకు పే స్కేలు అమలు చేయాలని,అర్హులైన వారికి ప్రమోషన్ లు కల్పించాలని,55 సం: నిండిన వారి వారసులకు ఉద్యోగ భద్రత కల్పించాలనీ,అందరికీ హెల్త్ కార్డులను మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ నేడు తహాశీల్దార్ కార్యాలయం ముందు నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా న్యాయమైన డిమాండ్లుతో కూడిన మెమోరాండంను తహసీల్దార్ కు అందచేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా వీఆర్ఏ సంఘం సభ్యులు మరీదు వెంకటేశ్వర్లుతో పాటు, జానకిరాములు,రవీందర్, కోటేశ్వరి, నాగేంద్ర,నాగలక్ష్మి, మీరా, ప్రసాద్, వలి, అప్పయ్య, రాజేష్, అక్బర్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసేవకుడు గా సర్పంచ్ భాగం శ్రీనివాసరావు



బోనకల్, ఫిబ్రవరి 7 ప్రజా పాలన ప్రతినిధి: మండల పరిధిలోని సోమవారం గోవిందాపురం ఏ గ్రామం లో సర్పంచ్ బాగం శ్రీను వాసరావు గ్రామం లో అనుబోతు వెంకటనారాయణ గత నెల గేదెలు లకు వేళ్ళీ కాలుకి దెబ్బ తగిలి గత కొన్ని రోజులు గా ఇబ్బంది పడుతుంటే సర్పంచ్ బాగం శ్రీను వాసరావు స్పందించి మానవతా దృక్పథంతో ముందుకు వచ్చి విజయవాడ కామినేని సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ లో డాక్టర్ బెజవాడ పాపారావు అర్థో స్కోపిక్, ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ సిటీ స్కాన్ చేసి చికిత్స అందించడం జరుగింది. వెంకటనారాయణ మాట్లాడుతూ మా గ్రామ సర్పంచ్ బాగం శ్రీను వాసరావు ముందుకు వచ్చి చికిత్స కోసం విజయవాడ సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ లో చికిత్స అందించడం ద్వారా వెంకటనారాయణ సర్పంచ్ బాగం శ్రీను వాసరావు కి కృతజ్ఞతలు తెలియజేశారు.

## మాతా, శిశు కేంద్రంను వినియోగంలోకి తీసుకురావాలి

**జిల్లా కలెక్టర్ భారతి హెూళికేరి**



మంచిర్యాల బ్యూరో, ఫిబ్రవరి 7, ప్రజాపాలన :ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు జిల్లాలోని కాలేజ్ రోడ్డులో నిర్మిస్తున్న ఆసుపత్రి నిర్మాణ పనులను ఈ నెల 15వ తేదీ లోగా పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ భారతి హెూళికేరి అధికారులను ఆదేశించారు. సోమవారం ఆసుపత్రి నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆసుపత్రిలో అన్ని విభాగాలను ఏర్పాటు చేయడం జరిగిందని, అవసరమైన సామాగ్రి, పరికరాలు సమకూర్చడంతో పాటు ఆసుపత్రి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఆసుపత్రి వరకు మంజూరైన అంతర్గత రహదారి నిర్మాణానికి సంబంధించి టెండరు ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందని, త్వరలో పనులు ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టి.ఎన్.ఎం.ఎన్.ఐ.డి.సి. ఈ.ఈ. ఎ.రవీందర్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## క్యాలెండర్ను ఆవిష్కరించిన ఇబ్రహీంపట్నం మున్సిపల్ చైర్మన్ స్రవంతి చందు



ఇబ్రహీంపట్నం ఫిబ్రవరి 7 ప్రజాపాలన ప్రతినిధి: ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ చైర్మన్ కప్పరి స్రవంతి చందు సోమవారంరోజున శ్రీ నిలయ బిల్డింగ్ ప్లానర్స్ వారి క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది . ఈ కార్యక్రమంలో శ్రీ నిలయ బిల్డింగ్ ప్లానర్స్ సివిల్ ఇంజినీర్ ప్రొప్రైటర్ చెనమోని రాఘవేందర్, చెనమోని శివ పాల్గొన్నారు.

## డిప్లొమా ఇంజనీర్స్ అసోసియేషన్ డైరీ ఆవిష్కరణ



హైదరాబాద్ 7 ఫిబ్రవరి ప్రజాపాలన: తెలంగాణ పంచాయతీ రాజ్ డిప్లొమా ఇంజనీర్స్ అసోసియేషన్ డైరీ సంగారెడ్డి జిల్లా లో ఆవిష్కరణ చేయడం జరిగింది.సంగారెడ్డి జిల్లా పంచాయతీ రాజ్ డిప్లొమా ఇంజనీర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అసోసియేషన్ డైరీ ని జిల్లా పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారి కార్యాలయం లో డి.వి.ఆర్.ఇ. తుమ్మలపల్లిజగదీశ్వర్, ఆందోల్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అంజయ్య తాల్క ఆవిష్కరించారు. సంగారెడ్డి జిల్లా అసోసియేషన్ సభ్యులు... ప్రెసిడెంట్ సురేష్ బాబు, వైస్ ప్రెసిడెంట్ యస్.యన్.యస్.కోటేశ్వర్ రావు, జి.అరవింద్ ఫైనాన్స్ సెక్రటరీ, జాయింట్ సెక్రటరీజె.క్రిష్ణ, ఆర్గనైజింగ్ సెక్రటరీసి.యచ్.రాకేశ్ కుమార్.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లు తులసి రాం, సత్యనారాయణ రెడ్డి,జి.కొండయ్య. డివిజన్ అకౌంట్స్ ఆఫీసర్ గట్టు రవిందర్,అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ రాంచెందర్, ప్రసాద్. అసిస్టెంట్ ఇంజనీర్లు బి.కృష్ణ,టి. మొగులయ్య, జె.కృష్ణ, మల్లేశం,టెక్నికల్ ఆఫీసర్స్ శేషశాయి,మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇలా చదువుపై ఆసక్తి పెరుగుతుంది

**మండల విద్యాశాఖ అదికారి విజయ్ కుమార్**



జన్నారం రూరల్ పిబ్రవరి 07 ప్రజాపాలన: ఆంగ్లా తెలుగు బోదనా పాఠశాలలో పుస్తక పఠనంలో విద్యార్థులకు చదువులపై అసక్షి పెరుగుతుందని మండల విద్యాశాఖ అధికారి విజయ్ కుమార్ అన్నారు, ఈ సందర్భంగా అయన సోమవారం మధ్యాహ్నం మాట్లాడుతూ జన్నారం మండలంలోని పోన్కల్ ప్రాథమిక ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ప్రభుత్వ అదేశాల మేరకు రీడ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు, విద్యార్థులలో అభ్యాసన శక్తిని నైపుణ్యాన్ని పంపేందుకు వందరోజుల పుస్తక పఠన కార్యక్రమాన్ని ప్రారంభించామని తెలిపారు, పుస్తక పఠనంలో విద్యార్థులలో చదువుపై ఆసక్తి పెరుగుతుందని అయన వివరించారు, ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ఎచ్ఎం కే, జనార్ధన్, పాఠశాల ఎచ్ఎం జాజాల శీనివాస్, ఉపాధ్యాయులు ప్రభాకర్, విమలా, పాఠశాల చైర్మన్ దాసరి రాజమౌళి, మధ్యాహ్నబోజనరాలు ఐలవేని లక్ష్మి, మ్యాకల రమ, విద్యార్థులు, అటెండర్, తదితరులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ ప్రభుత్వ పథకాలు దేశానికే ఆదర్శం

**జడ్పిటిసి మధుకర్**



హైదరాబాద్ బ్యూరో 0 7 ఫిబ్రవరి ప్రజా పాలన : టిఆర్ఎస్ ప్రభుత్వ పథకాలు దేశానికే ఆదర్శం అని మర్పల్లి మండల జడ్పిటిసి పబ్బే మధుకర్ అన్నారు. వికారాబాద్ జిల్లా మర్పల్లి మండలంలో వికారాబాద్ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ పై వస్తున్న విమర్శలను కొట్టిపారేసిన మండల టీఆర్ఎస్ నాయకులు. సోమవారం టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ దళిత బంధు నిరుపేద లైన దళితులకు ఇచ్చారని ఎమ్మెల్యేకు ఎలాంటి సంబంధం లేదని జిల్లా స్థాయి అధికారులు ఎంపిక చేసిన వారికి దళిత బంధు ఇచ్చారని అన్నారు. ఎమ్మెల్యే పై ఆరోపణలు చేస్తే ఇకపై సహించబోమని అన్నారు. జడ్పిటిసి మధుకర్ మాట్లాడుతూ ఎమ్మెల్యే లను కించపరిచి మాట్లాడితే ఖబడ్దార్ అని హెచ్చరించారు. తెలంగాణ పథకాలను చూసి కేంద్ర ప్రభుత్వం కాపీ కొడుతుందని, తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ దేశంలో నెంబర్ వన్ ముఖ్యమంత్రి అని అన్నాడు. రాష్ట్రంలో అమలు చేస్తున్న పథకాలు దేశానికే ఆదర్శం అని అన్నాడు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మధుకర్, ఎంపీపీ బట్టు లలిత రమేష్, వైస్ ఎంపీపీ మోహన్ రెడ్డి, ఎంపీటీసీలు రవీందర్, సంగీత వసంత్, నాయకులు మధు, యాదయ్య, రవి, పాల్గొన్నారు.

# మత్తుపదార్థాల నిర్మూలనే లక్ష్యంగా కృషి చేయాలి: జిల్లా ఎస్పీ కోటిరెడ్డి ఐపీఎస్

వికారాబాద్ బ్యూరో 07 ఫిబ్రవరి ప్రజా పాలన : గంజాయి, డ్రగ్స్, మత్తుపదార్థాల నిర్మూలన కొరకై ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకొని తమ కర్తవ్యాన్ని నిర్వహించాలని జిల్లా ఎస్పి ఎన్. కోటి రెడ్డి ఐపిఎస్ సూచించారు. సోమవారం వికారాబాద్ టౌన్ పురపాలక కార్యలయంలో ప్రజాప్రతినిధులు వివిధ శాఖల అధికారులతో జిల్లా ఎస్పి ఎన్. కోటి రెడ్డి ఐపీఎస్ ''గంజాయి,డ్రగ్స్ మరియు మత్తుపదార్థాల నిర్మూలన'' పైన అవగాహన సదస్సు కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో జిల్లా ఎస్పి మాట్లాడుతూ గంజాయి వంటి మాదకద్రవ్యాలను అంతమొందించేందుకు సామాజిక బాధ్యతగా తీసుకొని మొగ్గలోనే తుంచాలని పేర్కొన్నారు. ప్రజా ప్రతినిధులు, వ్యాపారులు, అన్ని వర్గాల ప్రజలు, యువకులు, విద్యార్థులు గంజాయి, మత్తుపదార్థాల వినియోగం వలన కలిగే నష్టాలు మొదలగు విషయాలపై అవగాహన కలిగి ఉండాలని వివరించారు. అన్నీ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు, విధ్యార్థులు ప్రతి ఒక్కరి సహకారంతో సామాజిక ఉద్యముగా మాదకద్రవ్యాలను తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు. గంజాయి సాగు కాకుండా ఆయా ప్రాంతాలలో ఉండే ప్రజాప్రతినిధులు ప్రజలలో అవగాహన కల్పించాలని, ఇటువంటి చట్ట వ్యతిరేక చర్యలపై ప్రజలు, ప్రజాప్రతినిధులు అప్రమత్తమై పోలీస్ వారికీ ముందస్తు సమాచారం అందించాలని సూచించారు. ఎవరైనా సాగు చేస్తే ప్రభుత్వం అందించే సబ్సిడీలు రద్దు అవుతాయి అనే విషయాన్ని ప్రజలలో అవగాహన కల్పించాలని అన్నారు. గంజాయి వంటి మాదక ద్రవ్యాలను కట్టడి చేయకుంటే భవిష్యత్తులో సమాజంపై తీవ్రమైన దుష్ప్రభావం పడే ప్రమాదం ఉందని అన్నారు. దేశ భవిష్యత్తును నిర్ణయించే యువత గంజాయి, మత్తుపదార్థాల బారిన పడకుండా వారి భవిష్యత్తు దృష్యా మత్తు పదార్థాల సరఫరా, ఉత్పత్తి చేస్తున్న వారిపై ఉక్కుపాదం మోపి వాటిని యువతకు దూరం చేసి "గంజాయి, మత్తుపదార్థాల రహిత జిల్లా మార్చడమే మన లక్ష్యం'' గా పెట్టుకోవాలని, ఇదివరకే జిల్లా లో గంజాయి,గుడుంబా మరియు డ్రగ్స్ పైన ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగింది అని యువతను ప్రజలను యువతను మత్తు పదార్థాల నుండి రక్షించవలసిన బాధ్యత మన పైనే ఉందని గంజాయి సేవించిన వ్యక్తి మత్తులో ఎన్నో చట్టవ్యతిరేకమైన కార్యక్రమాలు చేసే అవకాశం ఉన్నందున ముందుగానే దాన్ని నిర్మూలించాలన్నారు. తరువాత జిల్లా ఎస్పి గారు అధికారులందరితో కలసి పూర్తిగా గంజాయి/ డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చడంలో తమ వంతు కర్తవ్యాన్ని పటిస్తాం అని ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో .ఎక్సైజ్ సూపరింటెండెంట్ మల్లా రెడ్డి, వికారాబాద్ డిఎస్పి సత్యనారాయణ, మున్సిపాల్ కమిషనర్ శరత్ చంద్ర, వికారాబాద్ చైర్ పర్సన్ మంజుల రమేశ్, వైస్ చైర్ పర్సన్ శంషాద్ బేగం, వికారాబాద్ ఇన్స్పెక్టర్ రాజ శేఖర్, వికారాబాద్ ఎక్సైజ్ సిఐ, అందరూ కౌన్సిలర్ లు, కో ఆప్షన్ మెంబర్లు, మున్సిపాల్ సిబ్బంది, ఎక్సైజ్ , అగ్రికల్చర్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# గోదావరి పై వంతెన ఎప్పుడు నిర్మిస్తారు: జిల్లా బీజేపీ అధ్యక్షులు



మంచిర్యాల బ్యూరో , పిబ్రవరి06, ప్రజాపాలన:ఎన్నికల ప్రచారంలో మంచిర్యాల గోదావరి నదిపై వంతెన నిర్మాణం చేపడుతానని హామీలు ఇచ్చిన కేసీఆర్ ఎప్పుడు వంతెన నిర్మాణ చెపడుతారో చెప్పాలని జిల్లా బీజేపీ అధ్యక్షులు రఘునాథ్ వెర్రబెల్లి ప్రశ్నించారు. సోమవారం ముఖ్యమంత్రి హామీ నెరవేర్చాలని కోరుతూ జిల్లా బిజెపి అద్వార్యంలో గోదావరిలో దిగి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో వంతెన నిర్మాణ పనులకు125. కోట్ల రూపాయలు విడుదల చేస్తున్నాము అని తప్పుడు మాటలను చెప్పి ఇక్కడి ప్రజలను కేసీఆర్ నమ్మించాడని విమర్శించారు. అదేవిధంగా స్థానిక ఎమ్మెల్యే దివాకర్ రావు జిల్లా లోని ఇతర ఎమ్మెల్యే లు, టిఆర్ఎస్ నాయకులు కొబ్బరికాయకు కొట్టి, టపాకాయలు కాల్చి, మిఠాయిలు పంచి సంబరాలు చేసుకొన్నారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శులు మునిమంద రమేష్ , అందుగుల శ్రీనివాస్, మంచిర్యాల పట్టణ అధ్యక్షులు వంగపల్లి వెంకటేశ్వర్ రావు, పెద్దపల్లి పురుషోత్తం, అందుగుల శ్రీనివాస్, మునిమంద రమేష్, కర్ణ శ్రీధర్, రజినిష్ జైన్, రేకందర్ వాణి, పట్టి వెంకట కృష్ణ, జోగుల శ్రీదేవి, బొద్దున మల్లేష్, ముదాం మల్లేష్, బొడకుంట ప్రభ, పూదరి రమేష్, బద్దరపు రాజమౌళి, కోడి రమేష్, విశ్వభర్ రెడ్డి, ఆకుల అశోక్ వర్ధన్, గాజుల ప్రభాకర్, ఈర్లా సదానందం, బోయిని దేవేందర్, అమిరిషెట్టి రాజు, పల్లే రాకేష్, పచ్చ వెంకటేశ్వర్లు, బల్ల రమేష్, పచ్చ వెంకటేశ్వర్లు ,తదితరులు పాల్గొన్నారు.

# తహశీల్దార్ కార్యాలయం ఎదుట విఆర్ఎల ధర్నా



ఇబ్రహీంపట్నం ఫిబ్రవరి తేదీ 7 ప్రజాపాలన ప్రతినిధి : తెలంగాణ గ్రామ రెవెన్యూ సహాయకుల (విఆర్ఎ) ఐక్య కార్యాచరణ రంగారెడ్డి జిల్లా కమిటీఆధ్వర్యంలో యాచారం మండల తహశీల్దార్ కార్యాలయం ఎదుట విఆర్ఎ ల ధర్నా మెమోరండం అందజేసినారు. ఈకార్యక్రమానికి సిఐటియు రంగారెడ్డి జిల్లా కార్యదర్శి చంద్రం మోహన్. సిఐటియు రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు పెండ్యాల బ్రహ్మయ్య లు మద్దతు తెలిపి మాట్లాడారు. అంసేబ్లీలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన పే-స్కేల్ జీఓ ను వెంటనే విడుదల చేయాలని. చనిపోయిన విఆర్ఎ ల వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలని. అరుహులైన వారికి పదోన్నతులు కల్పించాలని. పెండింగ్ జీతాలు చెల్లించాలని. కనీస వేతనం అమలు చేయాలని. వేతనం పైన 30%శాతం పెంచి నేటికీ 18నేలలు పిఆర్ సీ జివో ఇవ్వాలని తక్కువ వేతనాలతో బ్రతుకులు వెళ్ళదిస్తున్నారని. పెరిగిన ధరలకు అనుగుణంగా అమలుచేయడం లెదనీ మాండీ పడ్డారు..విఆర్ఎ లందరికీ. డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇవ్వాలని. కరోనా లో చనిపోయిన విఆర్ఎ లకు 50లక్షలు ఎక్స్ గ్రేషియ ఇవ్వాలని. ఈ నేల 10న చలో కలెక్టరేట్ జయప్రదం చేయాలని. తహశీల్దార్ మహమూద్ అలీ గారికి డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో విఆర్ఎ లు జంగయ్య, వెంకటయ్య, శ్రీనివాస్, నవీన్, శంకర్..రాజు. కృష్ణ య్య. చంద్రయ్య. నాగరాజు. బుగరాములు. స్వామి. తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ మీటింగ్ విజయవంతం చేయాలి



ఇబ్రహీంపట్నం ఫిబ్రవరి 7 ప్రజా పాలన ప్రతినిధి. ఈనెల 9వ తేదీన ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో తెరాస పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్,మంత్రి కేటీఆర్ గారి ప్రోగ్రామ్ పర్యటనకు సంబంధించి జిల్లా పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఆదేశాల మేరకు ఇబ్రహీంపట్నం మండల్ తెరాస పార్టీ అధ్యక్ష కార్యదర్శులు, చిలకల బుగ్గ రాములు,భాస్కర్ రెడ్డి అధ్యక్షతన మండల పార్టీ కార్యకర్తలు సమావేశం ఈరోజు స్థానిక వైష్ణవి ఫంక్షన్ హాల్లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా తెరాస పార్టీ రాష్ట్ర యువనాయకులు శ్రీమంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి (బంటీ) స్థానిక ఇబ్రహీంపట్నం ఎంపీపీ పి. కృపేష్ గారి తో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు నియోజకవర్గ అభివృద్ధి కొరకు ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి గారు ఎంతో కృషి చేస్తున్నారని రాష్ట్ర సీఎం కేసీఆర్ గారు ఆశీర్వాదంతో ఇప్పటికే నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించారు అని, నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కేటీఆర్ గారు వస్తున్నారని,అందులో భాగంగా గ్రామాల్లో కార్యకర్తలు ,నాయకులు, వివిధ గ్రామాల్లోని ప్రజా ప్రతినిధులు పెద్దఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు, అలాగే అనుబంధ సంఘాలు లోని విద్యార్థి, యువజన నాయకులు బైక్ ర్యాలీలో పాల్గొన్న పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మంచిరెడ్డి ప్రతాపరెడ్డి, సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు బూడిద రామ్ రెడ్డి,సింగల్ విండో చైర్మన్లు బిట్ల వెంకటరెడ్డి,మహేందర్ రెడ్డి,సుదర్శన్ రెడ్డి,రాజా శేఖర్ రెడ్డి మండల రైతు కోఆర్డినేటర్ మొద్దు అంజిరెడ్డి, నాయకులు మంద సురేష్, మంకాల దాసు,ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు ఏనుగు భరత్ రెడ్డి,నియోజకవర్గ యూత్ అధ్యక్షులు జెర్కొని రాజు, టిఆర్ఎస్వి నియోజకవర్గ అధ్యక్షులు నిట్టు జగదీశ్వర్,మండల పార్టీ ఉపాధ్యక్షులు కాలే గణేష్,దేరంగుల నరసింహ, చెరుకూరి రవీందర్,పోలే కృష్ణ ముదిరాజ్,బల్వంత్ రెడ్డి,రామ్ రెడ్డి,ఉడుతల సతీష్ గౌడ్,మండల యూత్ అధ్యక్షులు నిమ్మల ప్రసాద్ గౌడ్,దొండ మనీష్ రెడ్డి, వినోద్ రెడ్డి,తోట్ల ధ్రువ, శివ రెడ్డి, విజయ్,యాదగిరి,బాషాి మైసయ్య,పి మాధవి , మంగ,శివిరల,జ్యోతి గ్రామాల్లోని ఎంపిటిసిలు సర్పంచ్లు, సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కుష్ఠు వ్యాది మచ్చలపై అవగాహన




మధిర ఫిబ్రవరి 7 ప్రజా పాలన ప్రతినిధి : మధిర మున్సిపాలిటీ పరిధిలో సోమవారం నాడు , మడుపల్లి గ్రామంలో ఎస్సి కాలనీ పిఎస్ నందు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ తరపున పిహెచ్సి దెందుకు రు వైద్య అధికారులు డా వెంకటేష్ డా శశిదర్ సూచనల మేరకు జిల్లా ఎయిడ్స్ %డ% లెప్రసీ విభాగం ద్వారా పిహెచ్సి పారామెడికల్ హెచ్ఎస్ లంకా కొండయ్య బృందం కుష్ఠు వ్యాది సర్వేలో భాగంగా సోమవారం ఉదయం ఎస్సి కాలనీ పిఎస్ నందు సంపూర్ణ ము గా విద్యార్థులకు, మధ్యాహ్నా భోజన సిబ్బందికి అంగన్ వాడి సిబ్బంది కి కుష్ఠు వ్యాది మచ్చలు గురించి సంపూర్ణ ముగా అవగాహన పరిచినారు. ఈ కార్యక్రమం నకు ఆయా వార్డు కౌన్సిలర్ మేడికొండ కళ్యాణి కిరణ్ ముఖ్య అతిదిగా హాజరై కుష్ఠు రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలనీ తెలుపుతూ కుష్ఠు నివారణకు అందరు ప్రతిజ్ఞ చేబూనాలి అని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పిఎస్ హెచ్ఎం లింగంపల్లి అప్పారావు హెచ్ఎస్ సుబ్బలక్ష్మి హెల్త్ అసిస్టెంట్ నాగేశ్వరావు అంగన్వాడీ ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# రాజీవ్ స్వగృహ ప్లాట్లు గృహాలు ఈ వేలం

**జిల్లా కలెక్టర్ నిఖిల**



వికారాబాద్ బ్యూరో 07 ఫిబ్రవరి ప్రజాపాలన : రాజీవ్ స్వగృహ అధీనంలోని ప్లాట్లు, గృహలను ఓపెన్ %వ% - వేలం ద్వారా అమ్మకాలు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ నిఖిల సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు వికారాబాద్ జిల్లా తాండూర్ మండలంలోని కొకట్ గ్రామంలో సర్వే నం. 52 లో గల ప్లాట్లు, గృహలను పారదర్శకంగా, న్యాయపరమైన పద్దతిలో %వ%-వేలం ద్వారా ప్రభుత్వం నిర్ణయించే తేదీలలో అమ్మడం జరుగుతుందన్నారు. ఇందుకు సంబంధించిన పూర్తి సమాచారం త్వరలో తెలిజేయడం జరుగుతుందని కలెక్టర్ ప్రకటనలో తెలియజేసినారు.

# ట్రైనింగ్ ఆఫ్ యూత్ వెల్ నెస్ పాజిటివ్ లైఫ్ స్టైల్ ,ఫిట్ ఇండియా ప్రోగ్రాం



మధిర ఫిబ్రవరి 7 ప్రజా పాలన ప్రతినిధి నెహ్రూ యువ కేంద్ర. యూత్ కోఆర్డినేటర్ శివరాజు సుమంత్ ఆధ్వర్యంలో ట్రైనింగ్ ఆఫ్ యూత్ వెల్ నెస్ పాజిటివ్ లైఫ్ స్టైల్ ,ఫిట్ ఇండియా ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. ఈ ప్రోగ్రాం కు ముఖ్యఅతిథిగా మధిర టౌన్ %ూ×% సతీష్ కుమార్ , డాక్టర్ మురళి కృష్ణ రెడ్డి , శీలం వెంకట రెడ్డి సునీల్ పాల్గొనడం జరిగింది. ఎస్సై మాట్లాడుతూ యువత శారీరక మానసిక దృఢత్వం కలిగి ఉండాలి అని అప్పుడు మాత్రమే ఎటువంటి ఆరోగ్య సమస్యనైనా నా పరిష్కరించుకో గలరని అన్నారు యువత చెడు వ్యసనాలకు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సామాజిక స్పృహ కలిగి ఉండాలని అన్నారు. డాక్టర్ మురళి కృష్ణ రెడ్డి మాట్లాడుతూ పిల్లలందరూ వాకింగ్ యోగా అ నిత్యము అలవాటుగా మార్చుకోవాలి అని చెప్పారు . ఈ కార్యక్రమంలో దాసరి సాయి కుమార్ ,సాయి తేజ %ఎ%. నరసింహారావు , కాజా పాల్గొన్నారు.

# బహుజన్ సమాజ పార్టీలో మహిళలు, యువకులు చేరిక



ఇబ్రహీంపట్నం పిబ్రవరి తేదీ 8 ప్రజాపాలన ప్రతినిధి :బహుజన్ సమాజ్ పార్టీ ఇబ్రహీంపట్నం అసెంబ్లీ అబ్దుల్లాపూర్ మెట్ మండలం అనాజ్ పూర్ గ్రామంలో అబ్దుల్లాపూర్ మెట్ మండల మహిళా కన్వీనర్ ఏర్పుల జ్యోతి ఏర్పాటు చేసిన సమావేశంలో, కాంగ్రెస్ ,టీఆరెస్ పార్టీ నుండి బి ఎస్ పి లో చేరడం జరిగింది. టీఆరెస్ ప్రభుత్వం లో మా భూములు లాక్కుంటున్నారు, మా పిల్లల చదువిన చదువులకు ఉద్యోగాలు రాక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు కాబట్టి బహుజన రాజ్యంలో మాత్రమే మాకు, మా పిల్లలకు న్యాయం జరుగుతుందని, ప్రభుత్వ గురుకుల పాఠశాలలో మెరుగైన విద్యా అందించిన డా. ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ సార్ తోనే మా భవిష్యత్తు ఆధారపడి ఉంది అని కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన రాష్ట్ర కార్యదర్శి కందికంటి విజయ్ కుమార్ , గ్యార మల్లేష్ పార్టీలో చేరి మహిళా కమిటీ కూడా వేసుకోవడం జరిగింది. అదేవిధంగాఅబ్దుల్లాపూర్ మెట్ మండల కన్వీనర్ గా ఏర్పుల ప్రవీణ్ గారిని,ఆనాజ్ పూర్ సెక్టార్ అధ్యక్షుడు గా ఏర్పుల బాలనర్సింహా గార్లని నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కందికంటి విజయ్ కుమార్ గా, ఇబ్రహీంపట్నం అసెంబ్లీ అధ్యక్షులు గ్యార మల్లేష్, మరియు అనాజ్ పూర్ మహిళా మణులు, పెద్దలు, యువకులు పాల్గొన్నారు.


ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

**బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు**

| | | |
|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | చేవెళ్ల | 9849526878 |
| డి. వరప్రసాద్ | తెల్లాపూర్ | 9553999990 |
| నరోత్తమ్‌రెడ్డి | మేడిపల్లి | 9346970159 |
| వెంకటచారి | మందమర్రి | 9440868581 |
| వెంకటస్వామి | మంచిర్యాల | 9515048103 |
| కళ్యాణ్ సి.ఎం. | కూకట్‌పల్లి | 7842672389 |
| ఎం. గైబులు | వికారాబాద్ | 9704570475 |
| టి.రాంబాబు | శేర్లింగంపల్లి | 6301925113 |
| సత్య కిషోర్ | సిద్దిపేట | 6309723472 |
| బోడ మనోహర్ నంద | కరీంనగర్ | 9492927684 |
| బోడ మమత | జగిత్యాల | 9491127684 |
| రాజేందర్ ప్రసాద్ | ఖమ్మం | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | మధిర | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | పాలేరు | 9848895405 |
| ఆర్.రాజేశ్వర్ రావు | మయూర్ సెంటర్ | 9160400339 |
| మాలేడు నరేందర్ | ఖమ్మం రూరల్ | 8074550397 |
| టిఎస్.చక్రవర్తి | ఖమ్మం టౌన్ | 9948327333 |
| కోన.నరసింహారావు | మధిర రూరల్ | 9949426541 |
| ఆర్.శ్రీనివాస్ | ఎర్రుపాలెం మండలం | 8501020885 |
| బుక్య.శ్రీను | బోనకల్ | 868810293 |
| రత్నకిషోర్ నంద్రు | ఎర్రుపాలెం | 8142196692 |
| సి.మల్లేష్ | ఇబ్రహీపట్నం | 9618028334 |
| భుక్య శ్రీను | బోనకల్ | 86881020885 |
| సాయికృష్ణ | వైరా | 9951486635 |
| పి.పండు | చేవేళ్ల | 9963293635 |
| గొల్లపూడి దశరధన్ | జిల్లేడు, చౌదరిగూడ | 9951334682 |
| పుప్పాల కిరణ్ కుమార్ | రాజేంద్రనగర్ | 9666603538 |



# ‘బ్లడీ మేరీ’ తో టాలెంటెడ్ బ్యూటీ డిజిటల్ ఎంట్రీ..!




‘మెంటల్ మదిలో’ సినిమాతో టాలీవుడ్ లో ఎంట్రీ ఇచ్చిన అందాల భామ నివేదా పేతురాజ్.. విభిన్నమైన పాత్రలతో తెలుగు ప్రేక్షకులను ఆకట్టుకుంది. ‘చిత్రలహరి’ ‘బ్రోచేవారెవరురా’ చిత్రాలతో మంచి గుర్తింపు తెచ్చుకుని.. ‘అల వైకుంఠపురములో’ మూవీలో సెకెండ్ హీరోయిన్ గా నటించింది. ఆ తర్వాత ‘రెడ్’ ‘పాగల్’ వంటి సినిమాలలో నటించిన పేతురాజ్.. త్వరలో ‘విరాటపర్వం’ చిత్రంతో పలకరించబోతోంది. ఈ క్రమంలో ఇప్పుడు అమ్మడు “బ్లడీ మేరీ” అనే మూవీతో డిజిటల్ ఎంట్రీ ఇవ్వడానికి రెడీ అయింది. నివేదా పేతురాజ్ ప్రధాన పాత్రలో నటించిన “బ్లడీ మేరీ” చిత్రానికి సంబంధించిన అధికారిక ప్రకటన సోమవారం వెలువడింది. ‘కార్తికేయ’ ‘ప్రేమమ్’ ‘సవ్యసాచి’ వంటి చిత్రాలతో తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్న టాలెంటెడ్ డైరెక్టర్ చందు మొండేటి.. ఈ వెబ్ మూవీతో ఓటీటీ స్పేస్ లో ఎంటర్ అవుతున్నారు. తెలుగు ఓటీటీ ఫ్లాట్ ఫార్మ్ ఆహాలో త్వరలోనే ఈ మూవీ విడుదల కానుంది. తాజాగా విడుదలైన ‘బ్లడీ మేరీ’ ఫస్ట్ లుక్ పోస్టర్ లో నివేదా పేతురాజ్ కోపంగా ఇంటెన్స్ గా చూస్తూ కనిపిస్తోంది. ఆమె ప్రపంచంతో పోరాడేంత శక్తిమంతమైన మహిళ అని.. చెడ్డ వాళ్లకు ఆమె మహా చెడ్డదని ఇందులో చెప్పబడింది. మేరీని కలవడానికి.. కలిసి తన గురించి తెలుసుకోడానికి సిద్ధంగా ఉండండని మేకర్స్ పేర్కొన్నారు. నివేదా ఒక వైవిధ్యమైన పాత్రతో ఓటీటీ స్క్రీన్ మీదకు రాబోతోందని పోస్టర్ చూస్తే అర్థం అవుతోంది. మేరీ తనలోని లోపాలను అధిగమించి తనకెదురైన సమస్యలతో ఎలా పోరాటం చేసింది?.. తన వారిని రక్షించుకోవడానికి ఎంత దూరం వెళ్ళిందన్నదే ఆసక్తికరమైన పాయింట్ తో దర్శకుడు చెందు మొండేటి “బ్లడీ మేరీ” చిత్రాన్నిసస్పెన్స్ థ్రిల్లర్ గా రూపొందించారని తెలుస్తోంది. ఇందులో కిరిటీ దామరాజు – రాజ్ కుమార్ కసిరెడ్డి – బ్రహ్మాజీ – అజయ్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఆహా ఓటీటీ కోసం ‘కుడిఎడమైతే’ వంటి సక్సెస్ ఫుల్ వెబ్ సీరిస్ ను అందించిన పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ సంస్థ “బ్లడీ మేరీ” చిత్రాన్ని రూపొందించింది. టి. జి. విశ్వ ప్రసాద్ నిర్మించిన ఈ సినిమాకు వివేక్ కూచిబొట్ల సహ నిర్మాతగా వ్యవహరించారు. కీరవాణి తనయుడు కాలభైరవ సంగీతం సమకూర్చారు. కార్తీక్ ఘట్టమనేని సినిమాటోగ్రఫీ అందించగా.. విప్లవ్ ఎడిటింగ్ వర్క్ చేసారు. త్వరలో ఆహాలో స్ట్రీమింగ్ కాబోతున్న ఈ సినిమాతో చెందు మొండేటి – నివేదా పేతురాజ్ ఓటీటీ ఎంట్రీ ఎలా ఉండబోతుందో చూడాలి.

## గం గం గణేశా” చిత్రం తో వస్తున్న ఆనంద్ దేవరకొండ!




విజయ్ దేవరకొండ సోదరుడు, నటుడు ఆనంద్ దేవరకొండ తదుపరి చిత్రం ఈరోజు అధికారికంగా ప్రకటించబడింది. గం గం గణేశా అనే టైటిల్‌తో రూపొందిన ఈ కొత్త చిత్రానికి ఉదయ్ శెట్టి రచన మరియు దర్శకత్వం వహిస్తున్నారు. ఆనంద్ దేవరకొండ కెరీర్‌లో ఇదే తొలి యాక్షన్ ఎంటర్‌టైనర్. సినిమాని ప్రకటించేందుకు మేకర్స్ టైటిల్ పోస్టర్‌ను విడుదల చేశారు. మరియు ఈ చిత్రం త్వరలో సెట్స్‌పైకి వెళ్తుందని ధృవీకరించారు. హైలైఫ్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై కేదార్ సెలగంశెట్టి, వంశీ కారుమంచి నిర్మిస్తున్న ఈ చిత్రానికి చైతన్ భరద్వాజ్ సంగీతం అందిస్తున్నారు. మిగతా నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలు రానున్న రోజుల్లో వెల్లడి కానున్నాయి.

# ఏపీలో ఖిలాడీ ఆటలు సాగుతాయా..?




మాస్ మహారాజా రవితేజ నటించిన లేటెస్ట్ మూవీ “ఖిలాడి” ఫిబ్రవరి 11న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కాబోతోంది. ప్రమోషనల్ కంటెంట్ తో మంచి హైప్ క్రియేట్ చేసిన ఈ సినిమా.. దీనికి తగ్గట్టుగానే ప్రీ రిలీజ్ బిజినెస్ చేసింది. అయితే ఇప్పుడు కరోనా థర్డ్ వేవ్ ప్రతికూల పరిస్థితుల్లో సినిమాని ప్రేక్షకుల ముందుకు తీసుకురావాల్సి వస్తోంది. ‘క్రాక్’ సినిమాతో బ్లాక్ బస్టర్ అందుకున్న రవితేజ.. అదే ఏడాది సమ్మర్ లో “ఖిలాడీ” చిత్రాన్ని రిలీజ్ చేయాలని అనుకున్నారు. అయితే కరోనా మహమ్మారి ప్లాన్స్ అన్నీ తారుమారు చేసింది. షూటింగ్ కాస్త ఆలస్యం అవడంతో.. సరైన డేట్ కోసం వేచి చూసి వాలెంటైన్స్ వీక్ లో దించాలని నిర్ణయించుకున్నారు. కానీ ఇప్పుడు పెద్ద సినిమాల విడుదలకు అనుకూల పరిస్థితులేమీ లేవు. తెలంగాణాలో కోవిడ్ ఆంక్షలు లేనప్పటికీ.. ఆంధ్రప్రదేశ్ లో నైట్ కర్ఫ్యూ మరియు 50 పర్సంట్ ఆక్యుపెన్సీ నిబంధనలు కొనసాగుతున్నాయి. ఆక్యుపెన్సీ అనేది రవితేజ సినిమాకు పెద్దగా ఇబ్బంది లేకపోవచ్చు. ఎందుకంటే ‘క్రాక్’ సినిమా యాభై శాతం సీటింగ్ తోనే బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లు రాబట్టింది. కానీ రాత్రిపూట కర్ఫ్యూ అనేది కచ్చితంగా ఇబ్బందే. నైట్ కర్ఫ్యూ వల్ల మూడు షోలు ప్రదర్శించడానికి మాత్రమే అవకాశం ఉంటుంది. సెకండ్ షోలు లేకపోతే వసూళ్లపై తీవ్ర ప్రభావం పడుతుంది. ప్రస్తుతానికి ఈ నెల 14 వరకు ఏపీలో నైట్ కర్ఫ్యూ అమలులో ఉండబోతోంది. ఆ తర్వాత పరిస్థితిని బట్టి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుంది. ఒకవేళ సానుకూల నిర్ణయం వచ్చినా.. 11వ తేదీన థియేటర్లలోకి వచ్చే ‘ఖిలాడీ’ మొదటి నాలుగు రోజుల వసూళ్లకు దెబ్బే. ఒకవేళ షోల టైమింగ్స్ మార్చుకుంటే థియేటర్లలో నాలుగు షోలు వేసుకునే అవకాశం ఉంది. ఇప్పటికే కొన్ని ఏరియాల్లో పలు థియేటర్లలో నాలుగు షోలు వేసేలాగా ప్లాన్ చేసుకుంటున్నారు. ప్రస్తుతానికైతే ఏపీ రీజియన్ లో ఇంకా ఖిలాడీ బుకింగ్స్ ఓపెన్ కాలేదు. మరి రోజుకు ఎన్ని ఆటలు ప్రదర్శిస్తారు? అనే దానిపై త్వరలోనే స్పష్టత వస్తుందేమో చూడాలి. ఇకపోతే ‘ఖిలాడీ’ చిత్రాన్ని మరో వారం వాయిదా వేసే విషయాన్ని పరిశీలించాలని రవితేజ మేకర్స్ కు సూచించారనే టాక్ ఉంది. అయితే ఫిబ్రవరి 25న అరడజను క్రేజీ సినిమాలు షెడ్యూల్ చేయబడి ఉన్నాయి. ఈ నెల 18న రిలీజ్ చేస్తే సినిమా రన్ వారానికే పరిమితం అవుతుంది.. అదే 11న విడుదల చేస్తే రెండు వారాల పాటు సినిమా థియేటర్లలో ఉంటుందని మేకర్స్ ఆలోచిస్తున్నారట. అందులోనూ ‘ఖిలాడీ’ చిత్రాన్ని తెలుగుతోపాటుగా హిందీలోనూ రిలీజ్ చేస్తున్నారు. పెన్ స్టూడియోస్ వారు ఇప్పటికే దీనికి సంబంధించి అధికారిక ప్రకటన ఇచ్చారు. జయంతి లాల్ నిర్మించిన ‘గంగూబాయి’ చిత్రాన్ని పాన్ ఇండియా స్థాయిలో ఫిబ్రవరి 25న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు. ఇవన్నీ పరిగణలోకి తీసుకొని ఏపీలో పరిస్థితులు అనుకూలంగా లేకపోయినా రవితేజ చిత్రాన్ని ముందుగా ప్రకటించిన తేదీకే రిలీజ్ చేయాలని డిసైడ్ అయ్యారట. తక్కువ టికెట్ ధరలు ఉన్నా కంటెంట్ బాగుంటే వసూళ్లు వస్తాయని ‘బంగార్రాజు’ సినిమా ప్రూవ్ చేసింది.

ఇప్పుడు టైమింగ్స్ అడ్జస్ట్ చేసి ‘ఖిలాడీ’ సినిమా నాలుగు షోలు ప్రదర్శిస్తే నష్టాలు లేకుండా బయటపడొచ్చు. ఇకపోతే ఫిబ్రవరి 11న రవితేజ సమర్పిస్తున్న ‘ఎఫ్ ఐ ఆర్’ అనే తమిళ డబ్బింగ్ సినిమా కూడా రిలీజ్ అవుతోంది. ఇలా ఒకేరోజు మాస్ రాజా నటించిన సినిమాతో పాటుగా ఆయన ప్రెజెంట్ చేస్తున్న మూవీ కూడా థియేటర్లోకి వస్తుండటం విశేషం.

# ప్రేమికుల రోజున సర్కారు వారి ‘కళావతి’ పాట..!




సూపర్ స్టార్ మహేష్ బాబు నటిస్తున్న లేటెస్ట్ యాక్షన్ ఎంటర్టైనర్ “సర్కారు వారి పాట”. పరశురామ్ పెట్లా దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా ప్రస్తుతం షూటింగ్ దశలో ఉంది. ‘భరత్ అనే నేను’ ‘మహర్షి’ ‘సరిలేరు నీకెవ్వరూ’ వంటి హ్యాట్రిక్ హిట్స్ తర్వాత మహేష్ నుంచి రాబోతున్నఈ మూవీ కోసం అభిమానులు ఎంతో ఆతృతగా ఎదురు చూస్తున్నారు. సమ్మర్ కానుకగా మే 12న ఈ సినిమాని ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ఇప్పటికే ‘సర్కారు వారి పాట’ సినిమా నుంచి వచ్చిన ఫస్ట్ లుక్ – బ్లాస్టర్ – స్పెషల్ పోస్టర్స్ మంచి రెస్పాన్స్ తెచ్చుకున్నాయి. ఈ క్రమంలో మ్యూజికల్ ప్రమోషన్స్ స్టార్ట్ చేయడానికి రెడీ అయిన మేకర్స్.. ఫిబ్రవరి 14న ‘కళావతి’ అనే ఫస్ట్ సింగిల్ ని రిలీజ్ చేస్తునన్నట్లు ప్రకటించారు. మ్యూజిక్ డైరెక్టర్ ఎస్ ఎస్ థమన్ స్వరపరిచిన ఈ మెలోడీ.. ప్రేమికుల దినోత్సవాన్ని మరింత స్పెషల్ గా మారుస్తుందని ఫ్యాన్స్ భావిస్తున్నారు. ‘కళావతి’ పాటకు సంబంధించి ఫిబ్రవరి 9 – 11 మరియు 14 తేదీలలో మరికొన్ని అప్డేట్స్ ఇవ్వనున్నారు. ఇకపోతే ‘సర్కారు వారి పాట’ చిత్రంలో మహేష్ బాబు సరికొత్త లుక్ లో కనిపించబోతున్నారు. మహానటి కీర్తి సురేష్ హీరోయిన్ గా నటిస్తోంది. సముద్ర ఖని – ప్రకాష్ రాజ్ – వెన్నెల కిషోర్ – సుబ్బరాజు తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ – 14 రీల్స్ ప్లస్ – %+వీదీ% ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్స్ పై నవీన్ యెర్నేని – వై.రవిశంకర్ – రామ్ ఆచంట – గోపీచంద్ ఆచంట సంయుక్తంగా భారీ బడ్జెట్ తో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఆర్. మది సినిమాటోగ్రఫీ అందిస్తుండగా.. ఏఎస్ ప్రకాష్ ఆర్ట్ డైరెక్టర్ గా వర్క్ చేస్తున్నారు. మార్తాండ్ కె వెంకటేష్ ఎడిటింగ్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

# హరి హర వీరమల్లు కోసమేనా పవన్ ఇలా..!



పవన్ కళ్యాణ్ రాజకీయాల్లో ఉన్నా కూడా ఏమాత్రం ఆయన గ్లామర్ తగ్గలేదు అంటూ అభిమానులు కామెంట్స్ చేస్తున్నారు. రాజకీయాల్లో భాగంగా ఎప్పుడు మీడియా ముందుకు రావడం చేస్తున్నాడు. సినిమా తారలు ఎప్పడు మీడియా ముందుకు రావడం వల్ల ఇమేజ్ తగ్గే అవకాశాలు ఉన్నాయనే అభిప్రాయం ఉంది. కాని పవన్ కళ్యాణ్ ఎప్పుడు రాజకీయ కార్యక్రమం లేదా మరే కార్యక్రమం కోసం వచ్చినా కూడా ఆయన లుక్ గురించి క్రేజీగా చర్చించుకోవడం మనం చూస్తూనే ఉన్నాం. తాజాగా పవన్ కళ్యాణ్ ముచ్చింతల్ లో ఏర్పాటు చేసిన సమతా మూర్తి విగ్రహంను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన లుక్ అందరిని ఆకట్టుకుంది. ఇటీవల పవన్ కళ్యాణ్ కు సంబంధించిన ప్రతి సమావేశంలో కూడా లుక్ చాలా కూల్ గా ఉందంటూ అభిమానులు కామెంట్స్ చేస్తున్నారు. భీమ్లా నాయక్ సినిమాను పూర్తి చేసిన పవన్ కళ్యాణ్ త్వరలోనే హరి హర వీరమల్లు సినిమా సూటింగ్ లో జాయిన్ అవ్వబోతున్నాడు. కనుక కాస్త జుట్టు పెంచి లుక్ ను మార్చుతున్నట్లుగా తెలుస్తోంది. ఈ కొత్త తరహా లుక్ ఖచ్చితంగా హరి హర వీరమల్లు కోసం అంటూ అభిమానులు మరియు ఇండస్ట్రీ వర్గాల వారు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. దర్శకుడు క్రిష్ హరిహర వీరమల్లు సినిమాకు సంబంధించిన షూటింగ్ ఇప్పటికే సగం పూర్తి చేశాడు. బ్యాలన్స్ వర్క్ ను మార్చి లో పూర్తి చేయుబోతున్నట్లుగా తెలుస్తోంది. పవన్ కళ్యాణ్ ను ఈ లుక్ లో చూసిన అభిమానులు ఖచ్చితంగా హరి హర వీరమల్లు సినిమాలో ఆయన లుక్ మరో లెవల్ లో ఉండటం ఖాయం అన్నట్లుగా అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. పవన్ కళ్యాణ్ భీమ్లా నాయక్ లో పోలీస్ గా కనిపించబోతున్నాడు. ఇక భీమ్లా నాయక్ సినిమాలో మొఘలాయిల కాలంలోని ఒక దొంగ పాత్రలో కనిపించబోతున్నట్లుగా తెలుస్తోంది. పవన్ కళ్యాణ్ ఇప్పటి వరకు ఇలాంటి ఒక పీరియాడిక్ సినిమాను చేయలేదు. కనుక ఈ సినిమా ఆయన అభిమానులకు చాలా ప్రత్యేకం అనడంలో సందేహం లేదు. సినిమా షూటింగ్ ను చకచక పూర్తి చేసి ఇదే ఏడాది ద్వితీయార్థం లో విడుదల చేయాలనే పట్టుదలతో క్రిష్ వర్క్ చేస్తున్నాడు. మరి ఆయన భావించినట్లుగా ఈ ఏడాదిలో సినిమా ను విడుదల చేయడం సాధ్యమా అనేది చూడాలి. ఎందుకంటే పవన్ కళ్యాణ్ రాజకీయాల తో బిజీగా ఉండటంతో పాటు కరోనా వల్ల అనుకున్న ప్రకారం షెడ్యూల్స్ జరగక పోవచ్చు అనేది ఇండస్ట్రీ వర్గాల టాక్. అందుకే విడుదల విషయంలో కాస్త అటు ఇటు అయ్యే అవకాశం ఉందంటున్నారు. ఎప్పుడు విడుదల అయినా కూడా హరి హర వీరమల్లు సినిమా మరో రేంజ్ ఎంటర్ టైన్మెంట్ ను అభిమానులకు అందిస్తుందనే నమ్మకం వ్యక్తం అవుతోంది.

# రామ్ చరణ్ తో కొరటాల శివ సినిమా ఫిక్స్ ?



క్లాస్ డైరెక్టర్ కొరటాల శివ, మెగా పవర్ స్టార్ ‘రామ్ చరణ్’తో సినిమా చేయనున్నాడని వార్తలు వస్తున్నాయి. ఎన్టీఆర్ తో సినిమా పూర్తి అయిన తర్వాత, కొరటాల చరణ్ తో సినిమా ప్లాన్ చేస్తాడట. రచయితగా ఉన్న సమయలోనే చరణ్ కి కొరటాల ఓ కథ చెప్పాడని, ఆ కథనే ఇప్పుడు సినిమాగా చేయాలనుకుంటున్నాడని రూమర్స్ వినిపిస్తున్నాయి. నిజానికి మిర్చి సినిమా తర్వాతే.. వీరిద్దరి కాంబినేషన్ లో సినిమా రావాలి. కానీ, అప్పుడు సినిమా స్టార్ట్ అయి ఆగిపోయింది. మొత్తానికి చాలా గ్యాప్ తర్వాత ఈ కాంబినేషన్ ఫిక్స్ అయింది. అన్నట్టు కొరటాల ఇంద్రస్ట్రీలో ఉన్న ప్రతి స్టార్ హీరోతోనూ ఓ సినిమా చేయాలని ప్లాన్ చేసుకున్నాడు. అందుకే, జూనియర్ ఎన్టీఆర్ తో చేయబోయే సినిమా అనంతరం, కొరటాల చరణ్ తోనే సినిమా చేస్తున్నాడట. మరి హీరోల ఇమేజ్ ను బట్టి కథలు రాసే కొరటాల, చరణ్ కోసం ఎలాంటి కథ రాశాడో. ఏది ఏమైనా వీరి కలయికలో వచ్చే సినిమా పై భారీ అంచనాలు ఉంటాయి.



"మీరు గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని విశ్వసిస్తే,
మీరు స్వయం సహాయాన్ని నమ్ముతారు, ఇది ఉత్తమ సహాయం"
—డా. బి.ఆర్ అంబేడ్కర్

BUSINESS v/s SOCIAL ENGINEERING

20 సంవత్సరాల స్నేహ గ్రూప్ ప్రయాణం
వ్యాపారమా...? లేక సోషల్ ఇంజనీరింగా...?
మీరే చెప్పండి

BUSSINESS
వ్యాపారం ద్వారా వచ్చే లాభాన్ని పార్ట్నర్స్ గాని డైరెక్టర్ గాని పంచుకోవడాటాన్ని వ్యాపారం (Bussiness) అంటారు

SOCIAL ENGINEERING
సంస్థ నిర్వహించే కార్యకలాపాల ద్వార వచ్చే లాభం మొత్తాన్ని సొసైటీ మార్పు కోసం,పేదల అభివృద్ధి కొరకు,విద్య కొరకు,ఆరోగ్యం కొరకు వాడటాన్ని సోషల్ ఇంజనీరింగ్ అంటారు.

స్నేహ చిట్స్ లో కంపెనీకి వచ్చే లాభాల్ని చారిటీకి వాడుతూ మెంబర్స్‌కు వచ్చే లాభాలను మెంబర్స్‌కు ఇవ్వటం జరుగుతోంది

అంబేడ్కర్ టీవీ నిర్మాణం కొరకు స్నేహ మ్యాక్స్ లో డిపాజిట్ చేసిన వారందరికీ వారికి ఇవ్వాల్సిన ఇంట్రెస్ట్ (Interest)ని ఇచ్చి ఆ డిపాజిట్ ని మెంబర్స్‌కి అప్పులు ఇచ్చి,రికవర్ చేసిన తర్వాత వచ్చే లాభాల మొత్తాన్ని అంబేడ్కర్ టీవీ ఛానల్‌ను నడపటానికి వినియోగిస్తున్నాం

అంబేడ్కర్ టీవీ ఛానల్
సామాజిక దృక్పథంతో బహుజన సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, తద్వారా పరిష్కారమార్గంలోకి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తుంది

మహిళలు సాధించిన పురోగతి స్థాయి ద్వారా నేను సమాజ పురోగతిని కొలుస్తాను.
—డా. బి.ఆర్ అంబేడ్కర్

జై పూలే జై భీమ్ జై బహుజన జై భారత్


Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part ‘A’), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989